నేటి దినపత్రిక
సూర్య
17 వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
శనివారం | 21 సెప్టెంబర్ 2024 | పేజీలు 8

# నుడా అధికారులతో సమీక్ష



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నుడా కార్యాలయంలో వైస్ చైర్మన్ సూర్యతేజ నుడా అధికారులతో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వర్ణాంధ్ర 2047- విజన్ ప్లాన్‌లో భాగంగా నెల్లూరు సిటీ పరిసర ప్రాంతాలను ఆధునిక హంగులతో నివాసయోగ్యంగా తీర్చిదిద్దేందుకు వీలుగా నుడా అధికారులు మాస్టర్ ప్లాన్ తయారు చేయాలని ఆదేశించారు. సమావేశంలో కార్యదర్శి లక్ష్మీ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఈశ్వరరాజు ప్లానింగ్ అధికారి సుబ్బారావు, అకౌంట్స్ ఆఫీసర్ శ్రీమతి హేమలత, స్పెషల్ తహసిల్దార్ పెంచల రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్రయ్య, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పల్లిపాలెంలో.. పరువు హత్య !?

- కన్న కూతుర్ని కడతేర్చిన తల్లిదండ్రులు
- 25 రోజుల తర్వాత వెలుగు చూసిన ఘటన
- మృతదేహాన్ని వెలికి తీసి పంచనామా చేసిన పోలీసులు



2 లో

కుటుంబ పరువు తీస్తుందని కన్న కూతుర్ని కడతేర్చిన ఘటన కొడవలూరు మండలం పద్మనాభ సత్రం పంచాయతీలోని పల్లెపాలెంలో 25 రోజుల తరువాత శుక్రవారం దారుణమైన ఘటన వెలుగు చూసింది. సీఐ సురేంద్రబాబు, స్థానికులు కథనం మేరకు..

- విడవలూరు, మేజర్‌న్యూస్ :



మృతదేహాన్ని వెలికితీస్తున్న దృశ్యం

# రోగులకు మెరుగైన వైద్యసేవలందించడమే లక్ష్యం



ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన కలెక్టర్ ఆనంద్

*నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :*

రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వ సర్వజన వైద్యశాల అభివృద్ధికి వైద్యులు, అధికారులు అందరూ సమన్వయంతో సమర్ధవంతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ సూచించారు. శుక్రవారం ఉదయం నెల్లూరు ప్రభుత్వ సర్వజన వైద్యశాలను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆనం చెంచు సుబ్బారెడ్డి ప్రభుత్వ మెడికల్ కళాశాలలో వైద్యులు, అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఆసుపత్రి అభివృద్ధికి చేపట్టాల్సిన పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. మౌలిక వసతులు, ఆసుపత్రి నిర్వహణకు సంబంధించి చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలను వైద్యులు కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఆస్పత్రిలో బయో మెడికల్ వ్యర్ధాల సేకరణకు ప్రైవేట్ ఏజెన్సీని ఏర్పాటు చేయాలని, నెల్లూరు మున్సిపాలిటీ వారు సేకరించే సాధారణ చెత్తతో ఈ బయో వ్యర్ధాలు కలవకుండా చూడాలని, ఎట్టి పరిస్థితుల్లో కూడా బయో వ్యర్ధాలు సాధారణ కాలువల్లో వదలకూడదని, ఎవరైనా అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులకు సూచించారు. అలాగే ఆస్పత్రిలోని ఎస్‌టిపి ప్లాంటును వినియోగంలోకి తీసుకొచ్చేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆస్పత్రిలో ఆరోగ్యశ్రీ కేసుల సంఖ్యను మరింత మెరుగుపరచాలని, ప్రస్తుతం 60 శాతం మాత్రమే ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సేవలు అందిస్తున్నారని, దీనిని నూరు శాతానికి పెంచేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని వైద్యులకు సూచించారు. ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యం కోసం వచ్చిన ప్రతి ఒక్కరికి క్లైములు మంజూరయ్యేలా చూడాలన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా ఆస్పత్రికి మంజూరైన నగదుతో ఆస్పత్రిలో అత్యవసర అవసరాలకు వినియోగించాలని సూచించారు. ఆస్పత్రిలో అవసరమైన మౌలిక వసతులు, మెడికల్ ఎక్విప్మెంట్ కోసం ఏపీఎంఐడిసి ద్వారా ఎస్టిమేషన్లు తయారు చేసి పంపాలని సూచించారు.

## బ్లడ్ కాంపోనెంట్ సపరేటర్ యూనిట్‌ను ప్రారంభించిన కలెక్టర్



ఐసిఐసి బ్యాంక్ వారు సిఎస్ఆర్ నిధుల ద్వారా సమకూర్చిన బ్లడ్ కాంపోనెంట్ సపరేటర్ యూనిట్ను కలెక్టర్ ఆనంద్ ప్రారంభించారు. రూ.25 లక్షలు

-మిగతా 2లో



సీఎం చంద్రబాబు నాయకత్వంలో..

# ప్రజా పాలన

ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి

- కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తి
- వరదల నేపథ్యంలో సీఎం ఎంత కష్టపడ్డారో ప్రత్యక్షంగా చూశాం

వివరాలు 02లో

## కార్పొరేషన్ సెక్రెటరీగా ఫజులుల్లాహ్



నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ : నెల్లూరు నగర పాలక సంస్థ సెక్రెటరీగా ఫజులుల్లాహ్ నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. కమిషనర్ సూర్యతేజను కార్యాలయంలో శుక్రవారం కలుసుకుని పుష్పగుచ్ఛం అందజేశారు.

## 23లోగా రైతులందరూ పంట నమోదు, ఈకేవైసీ చేయించుకోవాలి

జేసీ కొల్లాబత్తుల కార్తీక్



వివరాలు 02లో

VIKRAMA SIMHAPURI UNIVERSITY
NELLORE – 524 324
Accredited with NAAC 'A' Grade (CGPA: 3.23)





Research Programmes Offered by VSU
English, Economics, Social Work, Biotechnology, Marine Biology, Chemistry, Computer Science, Physics, Zoology, Commerce, Business Management, Tourism Management.
P.G. & Professional Programmes Offered by VSU
M.A. (English, Pol. Sci.& Pub. Admn, Economics, Telugu, Social Work), MSc (Biotechnology, Biotechnology (5 yr Int.), Food Technology, Marine Biology, Microbiology, Organic Chemistry, Analytical Chemistry, Statistics, Botany, Computer Science, Mathematics, Physics, Zoology), Commerce and Other Courses (Computer Application, M.Com (Banking & Finance), M.Com, Business Management, Tourism Management, Logistics and Supply Chain Management, Physical Education (M.P.Ed))
UG Honours Introduced 2024
UG Honours Course in Statistics, Physics, Mathematics, B.Com Computer Applications, BBA-Logistics
- REGISTRAR

# సీఎం చంద్రబాబు నాయకత్వంలో ప్రజా పాలన

- ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి
- మన కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తి
- వంద రోజుల్లో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణ
- వరదల నేపథ్యంలో సీఎం ఎంత కష్టపడ్డారో ప్రత్యక్షంగా చూశాం
- రాబోయే రోజుల్లో మరిన్ని హామీల అమలుకు సీఎం కృషి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రంలో ప్రజా పాలన నడుస్తోందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. కొడవలూరులోని పీర్లచావిడి సెంటర్‌లో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ముందుగా ఇంటింటికి వెళ్లిన ఎమ్మెల్యే.. 100 రోజుల్లో జరిగిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల నివేదికను ప్రజలకు అందించారు. అనంతరం వేదిక వద్దకు చేరుకున్న ఎమ్మెల్యేకి పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ.. ఇంత మంచి కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీ నాయకులకు, గ్రామ ప్రజలకు, మీడియా ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తయిందని, గత 5 ఏళ్లలో కనిపించని మార్పు ఈ 100 రోజుల్లో కనిపిస్తోందన్నారు. మంచి ప్రభుత్వం అంటే ప్రజలు ప్రశాంతంగా జీవించడం అని అన్నారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో ప్రశాంత కొడవలూరును సాధించగలిగామన్నారు. ప్రతి వర్గానికి అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందుతున్నాయని చెప్పారు. సీఎంగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే తన తొలి 5 సంతకాలను ఐదు ముఖ్యమైన అంశాలపై పెట్టారని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తొలి సంతకాన్ని మెగా డీఎస్సీపై పెట్టి 16,437 ఉపాధ్యాయ నియామకాలకు పచ్చజెండా ఊపారన్నారు. గతంలో ఉన్న 3 వేల పింఛనును వృద్ధులకు 4 వేలు, దివ్యాంగులకు 6 వేలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడేనని కొనియాడారు. ప్రతి నెలా 1వ తేదీనే పింఛను అందిస్తూ వారిని ఆదుకుంటున్నారని పేర్కొన్నారు. పింఛన్ల పంపిణీలో నాయకులను భాగస్వాములను చేయడం వల్ల స్థానికంగా ఉన్న సమస్యలు పరిష్కరించేందుకు మార్గం దొరుకుతుందన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేసి ప్రజలకు మేలు చేశారన్నారు. గత ప్రభుత్వం అన్నా క్యాంటీన్లను మూసేస్తే.. మన చంద్రబాబు ఒకేసారి 100 అన్నా క్యాంటీన్లను రీఓపెన్ చేసి 5 రూపాయలకే పేదలకు కడుపు నిండా అన్నం పెడుతున్నారని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి అన్నారు. విజయవాడ వరదల నేపథ్యంలో సీఎం ఎంత కష్టపడ్డారో తాను ప్రత్యక్షంగా చూశానని, ఎక్కడా విశ్రాంతి అన్నది లేకుండా పనిచేశారని ఎమ్మెల్యే తెలిపారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ఆగస్టు 23న స్వర్ణ గ్రామ పంచాయతీ పేరిట రాష్ట్రవ్యాప్తంగా 13,326 పంచాయతీల్లో ఒకేరోజు గ్రామసభలు నిర్వహించి రికార్డు సృష్టించారన్నారు. గత ప్రభుత్వం రూ.12 వేల కోట్ల పంచాయతీల నిధులను పక్కదారి పట్టిస్తే.. మన ప్రభుత్వం కేంద్రం విడుదల చేసిన రూ.1,452 కోట్లను పంచాయతీలకు అందిస్తోందని వివరించారు. గత ప్రభుత్వం ఉద్యోగులకు ఏనాడు జీతాలు సక్రమంగా ఇచ్చింది లేదని, మన ప్రభుత్వం వచ్చిన వెంటనే ఉద్యోగులకు 1వ తేదీనే జీతాలు అందుతున్నాయన్నారు. దీపావళి పండుగ నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. సీఎం చంద్రబాబు గత ప్రభుత్వం తీసుకువచ్చిన 217 జీవోను రద్దు చేసి మత్స్యకారులకు మద్దతుగా నిలిచారన్నారు. చంద్రన్న బీమాను 10 లక్షలకు పెంచారని చెప్పారు. కాబట్టి ప్రజలందరూ మంచి చేసే ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని కోరారు. ఈ ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుందని వివరిం చారు. కార్యక్రమంలో టీడీపీ మండల ఇన్‌ఛార్జి మంగమూరు శ్రీహరిరెడ్డి, మండలాధ్యక్షులు అమరేందర్ రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి, బెజవాడ వంశీరెడ్డి, జీవీఎన్ శేఖర్‌రెడ్డి, రాజేంద్ర, వెంకట రమణారెడ్డి, చక్కా మదన్‌రెడ్డి, నరేంద్ర, యాకసిరి వెంకటరమణమ్మ, జిలాని బాషా, నక్క రమణయ్య, నాయబ్ రసూల్, పంది శ్రీనివాసులు, బుజ్జి రెడ్డి, వెంకీ, విజయ్ పాల్గొన్నారు.

# పల్లిపాలెంలో.. పరువు హత్య !?

- కన్న కూతుర్ని కడతేర్చిన తల్లిదండ్రులు
- 25 రోజుల తర్వాత వెలుగు చూసిన ఘటన
- మృతదేహాన్ని వెలికితీసి పంచనామా చేసిన పోలీసులు



**విడవలూరు, మేజర్‌న్యూస్ :** పల్లెపాలెం గ్రామానికి చెందిన తిరుమూరు వెంకటరమణయ్య దేవసేనమ్మల రెండో సంతానమైన శ్రావణి (23)కి గత రెండు సంవత్సరాల క్రితం బుచ్చిరెడ్డిపాలెం మండలంలోని ఒక గ్రామానికి చెందిన యువకుడితో వివాహం చేశారు. అయితే ఆ వివాహం నచ్చని శ్రావణి అతని వద్దకు వెళ్లకుండా ఇంట్లోనే తల్లిదండ్రుల వద్ద ఉంటూ జీవనం సాగిస్తూ వచ్చింది. అయితే ఇటీవల కాలంలో అల్లూరు మండలం నార్త్ ఆములూరు గ్రామానికి చెందిన ఒక యువకుడితో శ్రావణికి స్నేహం ఏర్పడింది. ఆ స్నేహం ప్రేమగా మారింది. ఈ విషయం తెలుసుకున్న శ్రావణి తల్లిదండ్రులు తమ కుమార్తె శ్రావణి కి మరో వివాహం చేయాలని గత 25 రోజుల క్రితం మరో యువకుడితో నిశ్చితార్థం చేసుకోవాలని నిశ్చయించారు. ఈ విషయం తెలుసుకున్న శ్రావణి తాను ప్రేమించిన యువకుడి వద్దకు వెళ్ళిపోయింది. దీంతో శ్రావణి తల్లి దేవసేనమ్మ ఈ విషయం తెలుసుకొని తిరిగి తన కుమార్తెను ఇంటికి తీసుకు వచ్చేసింది. అయితే శ్రావణి మళ్లీ తనను ప్రేమించిన వ్యక్తి వద్దకు వెళ్లాలని నిశ్చయించుకోవడంతో తమ కుమార్తె తమ మాట వినకుండా పరువు తీస్తుందన్న కోపంతో గత 25 రోజుల క్రితం శ్రావణిపై దాడి చేయడం జరిగింది. దీంతో ఆమె మృతి చెందడంతో ఆ విషయాన్ని గ్రామస్తులకు తెలియకుండా తమ ఇంటి పక్కనే ఉన్న ఖాళీ స్థలంలో తమ కుమార్తె శ్రావణి మృతదేహాన్ని పూడ్చిపెట్టి దానిపై ముళ్ళకంపను కట్టారు. అనంతరం ఏమీ జరగనట్లుగానే శ్రావణి తల్లి దేవసేనమ్మ తమ ఇంట్లో పూజ ఉందని గ్రామస్తులు పిలిచి అందరికీ భోజనాలు పెట్టింది. అయితే గత రెండు రోజుల క్రితం తమ ఇంటికి సమీపంలో ఉన్న మరో ఇంటి వారి కోడి శ్రావణిని పూడ్చిపెట్టిన ఖాళీ స్థలం వైపు వెళ్ళగా దానిని తరుముకుంటూ వెళ్లిన యువకుడు ముల్లకంపను గుర్తించి అక్కడ ఎవర్నో పూడ్చిపెట్టినట్లు గుర్తించారు. వెంటనే 100కు కాల్ చేసి సమాచారాన్ని అందించారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు శ్రావణి తల్లిదండ్రులను లోతుగా విచారించగా.. అసలు విషయాలు బయటకు వచ్చాయి. దీంతో స్థానిక తహసిల్దార్ వైద్యుల ఆధ్వర్యంలో శ్రావణి మృతదేహాన్ని బయటకు తీసి పంచనామా పోస్టుమార్టం చేసినట్లు తెలిపారు. అనంతరం ఇది హత్య కేసుగా నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

# 23లోగా రైతులందరూ పంట నమోదు, ఈకేవైసీ చేయించుకోవాలి



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** జిల్లాలో వ్యవసాయ, ఉద్యానవన రైతులందరూ ఈనెల 23వ తేదీలోగా పంటల నమోదు, ఈకేవైసీ తప్పని సరిగా చేయించుకోవాలని జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ తెలియజేశారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లోని ఆయన ఛాంబర్‌లో వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులతో ఖరీఫ్ పంటల నమోదు, ఈకేవైసీల నమోదు కార్యక్రమాలపై ఆయన అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఖరీఫ్ పంటలకు ఈక్రాప్ నమోదు నూరు శాతం చేయాలని ఆయన అధికారులు ఆదేశించారు. జిల్లాలో ఈకేవైసీ చేయడానికి వ్యవసాయశాఖ అధికారులకురైతులు సహకరించాలని ఆయన కోరారు. రైతులకు ప్రభుత్వం నుండి రాయితీలు పొందడానికి తప్పనిసరిగా పంట నమోదు, ఈకేవైసీ తప్పని సరిగా చేయాలని ఆయన చెప్పారు. జిల్లాలో ఈక్రాప్ బుకింగ్ అనంతరం సెప్టెంబర్ 19 నుండి 24వ తేదీ వరకు గ్రామాల్లో జాబితాలను ప్రచురించి, గ్రామ సభలు నిర్వహించా లన్నారు. రైతుల నుండి గ్రామ సభల్లో వచ్చిన అర్జీలను సెప్టెంబర్ 25వ తేదీ నుండి 28వ తేదీ వరకు సోషల్ ఆడిట్ గ్రీవెన్స్ రేడ్రెస్సెల్ నిర్వహించాలని ఆయన చెప్పారు. పంటల నమోదు అనంతరం సెప్టెంబర్ 30 తేదీన రైతు సేవా కేంద్రాల్లో జాబితాలు ప్రచురించాలని ఆయన చెప్పారు. సమావేశంలో జిల్లావ్యవసాయ శాఖ అధికారి సత్యవాణి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సుబ్బారెడ్డి, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, జిల్లా సహకార శాఖ అధికారి గురవప్ప, తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్యసేవలందించడమే లక్ష్యం



(మొదటి పేజీ తరువాయి)

విలువైన బ్లడ్ కాంపోనెంట్ సపరేటర్ (సెంట్రిఫ్యూజ్) ఎక్విప్‌మెంట్‌ను ఆసుపత్రిలోని బ్లడ్ బ్యాంకుకు అందజేయడం పట్ల ఐసిఐసి బ్యాంకు వారిని కలెక్టర్ అభినందించారు. కార్యక్రమంలో ఐసిఐసిఐ బ్యాంక్ ప్రతినిధులు హరీష్, రాంజీ, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

**ఆస్పత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించిన కలెక్టర్**

నెల్లూరు ప్రభుత్వ ప్రధాన వైద్యశాలకు విచ్చేసిన కలెక్టర్ ఆసుపత్రిలోని వివిధ విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించారు. తొలుత బ్లడ్ బ్యాంకు ను సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. ఓపి కౌంటర్ ను పరిశీలించి రోగులకు అందిస్తున్న ఓపీ స్లిప్పులను, డేటా ఎంట్రీ ని దగ్గరుండి పరిశీలించారు. అనంతరం ఆర్థోపెడిక్ విభాగాన్ని, ఆర్థోపెడిక్ పురుషుల, మహిళల వార్డులను పరిశీలించారు. డయాలసిస్ సెంటర్ ను పరిశీలించారు. ఆస్పత్రిలో రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, సౌకర్యాలపై ఆరా తీశారు. వైద్య సేవలో ఏమైనా లోపం ఉందా, వైద్యులు సక్రమంగా చూస్తున్నారా, ఆస్పత్రిలో చేరిన తర్వాత మీకు ఆరోగ్యం ఎలా ఉంది అని వివరాలను రోగులను అడిగి తెలుసుకున్నారు.

కలెక్టర్ వెంట జిజిహెచ్ సూపరింటెండెంట్ సిద్ధా నాయక్, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ గోవిందు, అడ్మినిస్ట్రేటివ్ అధికారి కళారాణి, జిల్లా వైద్యాధికారి పెంచలయ్య, డిప్యూటీ సూపరింటెండెంట్ బాషా, డిసిహెచ్‌ఎస్ రమేష్ నాథ్, ఏపీ ఎంఎస్ఐడిసి ఈఈ సుధాకర్ గౌడ్, పలువురు వైద్యులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఉపాధ్యాయ ఖాళీలు వెంటనే భర్తీ చేయాలి : ఏపీటీఎఫ్

**నెల్లూరు (విద్య), మేజర్‌న్యూస్ :** ఇటీవల జరిగిన పని సర్దుబాటు ప్రక్రియలో ఎస్జీటీలను హైస్కూల్‌కు సర్దుబాటు చేసినందున ప్రాథమిక పాఠశాలల్లో అనేక ఖాళీలు ఏర్పడి పేద విద్యార్థులు గుణాత్మక విద్యకు దూరం అవుతున్నారని, కావున వెంటనే ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఏ సురేందర్ రెడ్డి ఎం పిచ్చిబాబులు ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం సాయంత్రం నెల్లూరు జిల్లా డీఈఓ నువ్వు కలిసి ఉపాధ్యాయులకు పాఠశాలకు సంబంధించి వివిధ సమస్యల పరిష్కారం కొరకు ఏపీటీఎఫ్ నెల్లూరు జిల్లా బాధ్యులు ప్రాతినిధ్యం చేశారు. నెల్లూరు జిల్లాలో ఉపాధ్యాయులు పదోన్నతులు జరిగితే ప్రతిసారి అర్ధరాత్రి వరకు సీనియారిటీ జాబితాలు మరుస్తూ గందరగోళం కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నారని, దీనికి శాశ్వత పరిష్కారంగా సబ్జెక్టు వారీగా 300 మందిలో సీనియారిటీ జాబితాలు తయారుచేసి, డీఎస్సీ వారీగా అన్ని లిస్టుల ను మెరిట్ కం రోస్టర్ ప్రకారం రి ఆర్గనైజ్ చేయవలసిందిగా కోరారు. ఈ ప్రక్రియలో దసరా సెలవులు పూర్తయ్యేలోపు చేయకపోతే ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని తెలిపారు. సమగ్ర శిక్ష డీఈఓ కార్యాలయంలో అ నధికారికంగా పని చేసే వారిని పాఠశాలలకు పంపాలని, ఖాళీలను



నోటిఫికేషన్ ద్వారా పారదర్శకంగా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. పొదలకూరు మండలంలో ఎస్జీటీలను సర్ప్లస్ జాబితాలోని అవకతవకలను సరిచేసి ఎస్ జి టిలను పని సర్దుబాటు పూర్తి చేయవలసిందిగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అల్లంపాటి సురేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎం.పిచ్చిబాబు, ఏపీటీఎఫ్ బాధ్యులు సిహెచ్ వి.కృష్ణారెడ్డి, సయ్యద్ జుల్ఫికర్ అలీ, ఏ.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఒరిస్సాకి చెందిన చిన్న పిల్లలను తల్లిదండ్రులకు అప్పగింత




**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా రైల్వే స్టేషన్ లో డిస్టిక్ చైర్ ప్రొడక్షన్ ఆఫీసర్ జిఆర్‌పి పోలీసులు, బిబిఏ, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్, సీడబ్ల్యూసీ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, దిశ పోలీసులు తేదీ 13.09.2024 ఉదయం 8 గంటలకి ఒరిస్సా నుండి చెన్నై వెళ్తున్న ట్రైన్‌లో 11 మంది చిల్డ్రన్స్‌ని రేస్క్యూ చేయటం జరిగింది. ఒరిస్సా నుండి చెన్నైకి పనుల కోసం తీసుకు వెళుతున్న 5 మంది ఏజెంట్స్ నుండి 11 మంది పిల్లలను రేస్క్యూ చేయడం జరిగింది. డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ పిల్లలను నెల్లూరు చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరు పరిచి చెక్ వారి ఆదేశాల ప్రకారం ఆరుగురు అమ్మాయిలను నెల్లూరు బాలసదనం నందు, ఐదు మంది అబ్బాయిలను కొండాయపాలెం గేటు దగ్గర ఉన్న క్యాప్ బాయ్స్ హోమ్ నందు చేర్పించడం జరిగింది. తరువాత పిల్లల యొక్క వివరాలను సేకరించి వారి యొక్క తల్లిదండ్రులకు ఒరిస్సా లోని డిసిపియు యూనిట్‌కి సమాచారం అందించి వారిద్వారా పిల్లల తల్లిదండ్రులను గుర్తించి వారితో మాట్లాడి వారికి కౌన్సిలింగ్ చేసి వారిని నెల్లూరు చైల్డ్ వెల్ఫేర్ కమిటీకి వచ్చేలాగా మోటివేట్ చేయగా తేదీ 20.09.2024 ఉదయం 10 గంటలకి ఒరిస్సా నుండి నెల్లూరుకి పిల్లల యొక్క తల్లిదండ్రులు రావడం జరిగింది. అప్పుడు నెల్లూరు డిసిపియు యూనిట్‌లోని డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొడక్షన్ ఆఫీసర్, స్టాప్ వారిని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరు పరిచి వారి యొక్క ఆధారాలను చెక్ చేసి, వారు పిల్లలు యొక్క నిజమైన తల్లిదండ్రులని గుర్తించి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ యొక్క ఆధ్వర్యంలో మరియు జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ, సాధికారిత అధికారిని మరియు డిస్టిక్ చైల్డ్ ప్రొడక్షన్ ఆఫీసర్ అండ్ స్టాఫ్ ఆధ్వర్యంలో పిల్లలను తల్లిదండ్రులకు అప్పగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బిహేనా సుజన్, డిస్టిక్ చైన్ ప్రొడక్షన్ ఆఫీసర్ బి.సురేష్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ మాధవి, బాల సదన్ సూపర్నెంట్ లక్ష్మీబాయి డిసిపియు సిబ్బంది సిహెచ్ సమత బి.శైలజ పాల్గొన్నారు. పిల్లల వివరాలు లకమా, అంచనా, కిరుచి, అరకనా, పిటి, నమిత, రాయగడ ప్రాంతం ఒడిస్సా రాష్ట్రంగా గుర్తించారు.

## భయపెట్టి.. బెదిరించి..

# 50 లక్షలు దోచేశారు..

▶ ఏపీ జెన్కో రోడ్డు మార్గంలో దారి దోపిడీ



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ఇతర రాష్ట్రానికి చెందిన వ్యక్తులను గుర్తు తెలియని వ్యక్తులు బెదిరించి, భయపెట్టి వారి వద్ద ఉన్న లక్షల రూపాయలను దోచుకు వెళ్లారు. ఈ సంఘటన శుక్రవారం ఏపీ జెన్కో రోడ్డు మార్గంలో మార్గమధ్యంలో జరిగింది. పాండిచ్చేరి రాష్ట్రానికి చెందిన కొంతమంది స్థిరాస్తులు కొనుగోలు చేసుకునేందుకు ఈ ప్రాంతానికి వచ్చారు. సుమారు 50లక్షలు వాహనాల పెట్టుకొని ఈ రోడ్డు మార్గంలో వెళ్తున్నారు. కొంతమంది గుర్తుతెలియని దొంగలు వాహనాన్ని నిలిపి తాము పోలీసులమంటూ బెదిరించి వాహనం తనిఖీ చేయాలంటూ భయపెట్టి దాడి చేశారు. దీంతో వాహనంలో ఉన్న 50 లక్షల రూపాయలు నగదును దోచుకుని వెళ్ళిపోయారు. దీంతో పాండిచ్చేరి వాసులు పోలీసులకు ఫిర్యాదు చేయగా జిల్లాలోని కొంతమంది పోలీసులు బృందం జిల్లా వ్యాప్తంగా గాలింపు చర్యలు చేశారు. దొంగలను పట్టుకుంటామని పోలీసులు చెబుతున్నారు. ఈ దారి దోపిడీ సంచలనం రేకెత్తించింది.

## ఇంటింటికి.. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ముత్తుకూరు మండల కేంద్రంలో అధికార పార్టీ నాయకులు ఇంటింటికి ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమానికి సర్పంచ్ లక్ష్మి, పార్టీ ప్రధాన కార్యదర్శి మల్లికార్జున యాదవ్, వార్డు సభ్యులు షేక్ అబ్దుల్ షఫీ ఉల్లా, మత్స్యకర కమిటీ విభాగం అధ్యక్షులు ఏడుకొండలు, పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, పంచాయతీ కార్యదర్శి శేషగిరి, గ్రామ సచివాలయం అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ అందజేసిన ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్లు గోడలకు అతికించినారు. ఈ సందర్భంగా అధికార పార్టీ నాయకులు మాట్లాడారు. ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ సంక్షేమాన్ని కొనసాగిస్తున్నామని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఒక్కొక్కటి అమలు చేస్తున్నామని నాయకులు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ముత్తుకూరు మండలం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భక్తుల మనోభావాలతో ఆడుకుంటున్నారా..

▶ బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి కర్నాటి




**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** ప్రపంచంలోనే పేరుగాంచిన దేవదేవుడైన శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో భక్తులకు ఇచ్చే ప్రసాదంలో అత్యంత ప్రమాదకరమైన జంతు జాలాల అవశేషాలను అవశేషాలను కలిపి లడ్డు తయారు చేసిన దుర్మార్గులపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణం చర్యలు చేపట్టి దోషులు ఎంతటి వారైన అయినా ఉపేక్షించవద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కర్నాటి ఆంజనేయ రెడ్డి డిమాండ్ చేశారు శుక్రవారం నెల్లూరు బిజెపి కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కోట్లాదిమంది వచ్చి నిష్టా నియమాలతో దర్శనం చేసుకుని వెళ్లే సమయంలో శ్రీవారి ప్రసాదం లడ్డు లో ఇలాంటి వ్యర్థాలను కలపడం హిందువుల మనోభావాలపై దెబ్బ కొట్టడమే హాయ్ నా అన్నారు.. తక్షణం దోషులపై చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

## స్కూల్ గేమ్స్ ఎంపికలు ప్రారంభం



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని గండిపాళెం గురుకుల పాఠశాల క్రీడా మైదానంలో శుక్రవారం మండలస్థాయి స్కూల్ గేమ్స్ ఎంపికలు ప్రారంభమయ్యాయి. మండల సమన్వయకర్త అయిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల పీఈటీ సురేష్ బాబు విద్యార్థులకు గేమ్స్, అథ్లెటిక్స్ పోటీలను నిర్వహించారు. వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్, షాట్పుట్ విభాగాల్లో ఎంపికలు జరిగాయి. ఎంపికల్లో బాలబాలికలు 85 మంది పాల్గొన్నట్లు ఆయన తెలిపారు ఈనెల 23 నుంచి 25వ తేదీ వరకు నియోజకవర్గ స్థాయి పోటీలు వింజమూరులో జరుగుతాయన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ పుష్పరాజ్, ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర రావు, పీడీ, పీఈటీలు వాసు, నైమా తదితరులు పాల్గొన్నారు.

## చుంచులూరులో గ్రామసభ నిర్వహించిన పోలీసులు

**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలంలోని చుంచులూరు గ్రామంలో ఆత్మకూరు సీఐ గంగాధర్, మర్రిపాడు ఎస్ఐ శ్రీనివాసులు గురువారం రాత్రి గ్రామ ప్రజలతో మమేకమై గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ గంగాధర్ మాట్లాడుతూ గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ, అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నా తమకు వెంటనే సమాచారం ఇవ్వాలని, తాము తక్షణమే స్పందించి తగు చర్యలు తీసుకుంటామని, ప్రజలకు రక్షణ కల్పించడానికి నిరంతరము అందుబాటులో ఉంటామని అన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు గ్రామంలోని పలు సమస్యలను వారికి తెలియజేశారు. వారు వెంటనే స్పందించి వారం లోపల తమ దృష్టికి వచ్చిన సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలోని కూడళ్ళలో దాతల ద్వారా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, పశువులు రోడ్లపైకి రాకుండా తగు చర్యలు తీసుకోవాలని, మోటారు సైకిళ్ళలో ప్రయాణించేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కోరారు.

# కార్మికుల కోసంకార్మిక భీమా అమలు చేస్తున్న కేంద్రం

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** దేశంలోని అసంఘట్టిత రంగంలో పని చేస్తున్న కార్మికుల కోసం కేంద్ర ప్రభుత్వం కార్మిక భీమా అమలు చేస్తుంది ఆడపిల్లలు కోసం బేటీ పడవో బేటీ బచ్చావో లాంటి కార్యక్రమా లను వివరిస్తు కార్మికులందరు బీజేపీ లో చేరాలని పార్టీ సభ్యత్వ నమోదు పై అవగాహనా కల్పిస్తూ బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కే.రాజేశ్వరి నెల్లూరు లో




ఆమె పలుప్రాంతాలో సభ్యత్వ నమోదు చేశారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలగురించి తెలియజేస్తుంటే ప్రజలు అర్థం చేసుకుంటున్నారని తెలిపారు. అనూహ్యంగా యువత మహిళలు కార్మికులు బీజేపీలో సభ్యులుగా చేరుతున్నారని అన్నారు. ప్రతి ఇంటి నుంచి ఒక్కరికి బీజేపీ సభ్యత్వం ఇవ్వాలని లక్ష్యంతో సభ్యత్వనమోదు చేస్తున్నామన్నారు.

# అందరికీ నాణ్యమైన విద్య లభించాలన్నదే లక్ష్యం

## ప్రతిభా విద్యార్థులకు 6లక్షల స్కాలర్‌షిప్‌లు : దాత 'గార్లపాటి'



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** పేద, ధనిక తేడాలేకుండా అందరికీ నాణ్యమైన, కార్పొరేట్ విద్య లభించాలన్నదే తమ లక్ష్యమని, అందుకే 2005నుండి తమవంతుగా తమ గ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో టెన్త్‌లో ప్రతిభచూపిన విద్యార్థులకు తమ గార్లపాటి ట్రస్ట్ ద్వారా ప్రతిఏటా స్కాలర్‌షిప్‌లు అందజేస్తున్నామని ఆత్మకూరు మండలం కరటంపాడుకు చెందిన మాజీ ఉపమండలాధ్యక్షుడు, మాజీ సర్పంచ్, మాజీ ఎంపిటిసి మెంబర్, గార్లపాటి ఫౌండేషన్ డైరెక్టర్ గార్లపాటి వేణుగోపాల్‌నాయుడు పేర్కొన్నారు. పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు మాలకొండరావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో అతిధిగా పాల్గొన్న ఆత్మకూరు ఎస్ఐ షేక్ జిలానీ, దాత గార్లపాటి వేణుగోపాల్‌నాయుడు తమ గార్లపాటి ఫౌండేషన్ ద్వారా ప్రతిఏటాలాగే అందించే ప్రతిభా విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ను పంపిణీ చేశారు. 12మంది విద్యార్థులకు కార్పోరేట్ కాలేజిలోచేరేందుకు ప్రధమసంవత్సర మొత్తంగా 50వేలరూపాయల వంతున ఆరు లక్షలరూపాయలను పంపిణీ చేశారు. వేణుగోపాల్‌నాయుడు, ఆయన సోదరులు ల్యాంకో కంపెనీస్ మేనేజింగ్‌డైరెక్టర్ అండ్ వైస్‌చైర్మెన్, ఫౌండేషన్ చైర్మెన్ గార్లపాటి భాస్కరనాయుడు, ల్యాంకో చెన్నై శాఖ పర్యవేక్షకులు గార్లపాటి సుబ్బారావులు తమ ఔదార్యంతో ప్రతిభచూపే విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందజేస్తూ వారు కార్పోరేట్ విద్య పొందేలా చేస్తుండగా అనేకమంది పేద,మధ్యతరగతి విద్యార్థులు కూడా గార్లపాటి స్కాలర్‌షిప్‌లు పొంది నారాయణ, శ్రీచైతన్య విద్యాసంస్థల్లో ఇంటర్మీడియట్ అభ్యశిస్తున్న విషయం విధితమే. గార్లపాటి సోదరులు తమ దాతృత్వం, ఔదార్యం, సేవానిరతిలతో కోట్లాది రూపాయల స్వంత వ్యయంతో అనేక సామాజికసేవా కార్యక్రమాలను 2005 నుండి కొనసాగిస్తున్నారు. దాదాపు 1.2కోట్ల రూపాయలు వెచ్చించి తమ స్వగ్రామం కరటంపాడులోని తాము అభ్యశించిన జికెఎన్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు మౌళికవసతులు, విద్యాఉపకరణాల పంపిణీ, టెన్త్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు సమకూర్చుతున్నారు. గ్రామంలో వాటర్‌ప్లాంటు ఏర్పాటు చేసి అందరికీ సురక్షిత తాగునీటిని ఉచితంగా అందిస్తూ ప్రజల ఆరోగ్యం కాపాడుతున్నారు. దాంతోపాటు ఒక మొబైల్ వైద్య వాహనం, సిబ్బందిని ఏర్పాటు చేసి 12గ్రామాల్లో రోజుకొకటి,రెండు గ్రామాల్లో ఉదయం వేళ వైద్యసేవలు,మందులు ఉచితంగా స్వంత నిధులతో అందజేశారు. గ్రామంలో పాఠశాల, పంచాయతీకార్యాలయం తదితరాలకు ప్రహరీ గోడలు, శ్మశానాలకు దాదాపు 28లక్షల వ్యయంతో ఆదునీకరణ, నియోజక వర్గం స్థాయిలో తరచూ వికలాంగుల శిబిరాలు ఏర్పాటు చేసి వందలాది మందికి వివిద ఉపకరణాలను అందజేస్తుంటారు. వీటన్నింటితోపాటు తమ స్వగ్రామం కరటంపాడులోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రతి ఏటా విద్యార్థులకు ఉచితంగా 2జతల యూనిఫారం దుస్తులు, అవసరమైనన్ని లాంగ్‌నోటుపుస్తకాలు పంపిణీ చేస్తుంటారు. దాంతోపాటు ఈ పాఠశాలలో చదువుతూ 10వతరగతిలో ప్రతిభ చూపిన విద్యార్థులకు నారాయణ, శ్రీచైతన్య తదితర కార్పోరేట్ కాలేజిల్లో ఇంటర్ చదువుకునేందుకు ఏడాది 50వేల రూపాయలవంతున ఒక్కో విద్యార్థికి 1లక్షల రూపాయల స్కాలర్ షిప్‌ను అందజేస్తుంటారు. 2005నుండి గత ఏడాదివరకు 79మంది విద్యా ర్తులకు 79లక్షల రూపాయలు స్కాలర్‌షిప్ మొత్తం అందజేశారు. గార్లపాటి వేణుగోపాల్‌నాయుడు ప్రసంగిస్తూ సమాజానికి తమవంతుగా తమ ఫౌండేషన్ ద్వారా సేవలందిస్తున్నామని, దాంతోపాటు ప్రధానంగాఅందరికి నాణ్యమైన విద్య లభించాలన్న ధృక్పధంతో విద్యాసామగ్రితోపాటు స్కాలర్‌షిప్‌లను కూడా సమకూరుస్తున్నామన్నారు. విద్యార్థులందరూ ప్రతిభా వంతులు కావాలని, శ్రద్దాసక్తులతో అభ్యశించి నేటి ఆధునిక సాంకేతికయుగానికి అనుగుణంగా నైపుణ్యాలతోకూడిన విద్య పొంది ఉజ్వల భవిష్యత్తు పొందాలని ఆయన కోరారు. అతిధిగా పాల్గొన్న ఎస్ఐ జిలానీ మాట్లాడుతూ గార్లపాటి సోదరులు చేస్తున్న సామాజికసేవలు, స్వంతనిధులు కోట్లాది రూపాయలు వెచ్చించి అనేక మౌళికవసతులు కల్పించడం పట్ల ఎంతో సంతోషం వ్యక్తం చేస్తూ విద్యవైద్యం, ఆరోగ్యం పెంపొందించే ప్రోత్సాహకాలను స్వంత నిధులతో అందిస్తుండడం పట్ల వారికి అభివందనాలు తెలిపారు. గార్లపాటి వేణుగోపాల్‌నాయుడు, ఆయన సోదరులు చేస్తున్న సామాజికసేవా కార్యక్రమాలు తెలుసుకున్నానని, సమాజానికే వారు స్పూర్తిదాయకమన్నారు. గార్లపాటి సోదరులు గ్రామంలో పారిశుధ్యం మెరుగుకు గార్లపాటి సోదరులు 4.5లక్షల రూపాయల స్వంత నిధులతో ఒకట్రాక్టరును కూడా సమకూర్చి తమ ఔదార్యం చాటుకోవడంతో పాటు జన్మభూమికి అన్నివిదాలా తమవంతు సహాయసహకారాలం దించాలన్న లక్ష్యం రుజువుచేశారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాలకొండరావు,, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, సిబ్బంది వేణుగోపాల్‌నాయుడును శాలువాలు, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ పూనుగుంట రేవతి, తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి దావా పెంచలరావు, స్కూల్‌మేనేజ్‌మెంట్ కమిటీ చైర్మెన్ గౌస్, కోఆప్షన్‌మెంబర్లు, మాజీ సర్పంచ్ పఠాన్‌సాబ్జాన్‌ఖాన్ పాఠశాల, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గన్నారు. గార్లపాటి దాతృత్వాన్ని వారంతా కొనియాడి కృతజ్ఞతలు తెలిపారు.

# సంక్షోభంలోనూ సంక్షేమం, అభివృద్ధికి సీఎం ప్రాధాన్యత : ఎమ్మెల్యే

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సంక్షోభంలో ఉన్నప్పటికీ ప్రజల సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ముందడుగు వేస్తుందనిఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేర్కొన్నారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి 100 రోజులు పూర్తయిన సందర్భంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని మండలంలోని దాసరిపల్లి గ్రామంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తెదేపా, జనసేన, భాజపా నాయకులు, అధికారులతో కలిసి ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సరిగా లేకపోయినా సీఎం చంద్రబాబునాయుడు 100 రోజుల్లో ప్రజా ప్రయోనమైన మంచి కార్యక్రమాలను అమలు చేసి ప్రజల చేత ఇది మంచి ప్రభుత్వం అని అనిపించుకున్నారన్నారు. ప్రజలు కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని పది మందికి వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమం ఈనెల 26వ తేదీ వరకు అన్ని మండలాల్లో కొనసాగుతుందన్నారు తెదేపా, జనసేన, భాజపా నాయకులంతా అధికారులు, సచివాలయ సిబ్బందిని సమన్వయం చేసుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. 100 రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసం ఏమి చేసిందో ప్రస్తావించాలన్నారు. అలాగే ప్రభుత్వం వంద రోజుల్లో పూర్తిచేసి మెగా డీఎస్సీ, పించన్ల పెంపు, ల్యాండ్ టైటిలింగ్ చట్టం రద్దు, విజయవాడ వరద బాధితులకు సహాయం, అన్న క్యాంటీన్లు తదితర కార్యక్రమాలను ప్రస్తావించారు. నియోజకవర్గంలో




నిరుద్యోగ సమస్యతోపాటు విద్య, వైద్యం, నీటి సమస్యలు అధికరంగా ఉన్నాయన్నారు. అందుబాటులోకి వచ్చే ప్రతి రూపాయను సద్వినియోగం చేసి నియోకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే విషయంపై ప్రత్యేక దృష్టి పెడుతున్నానన్నారు. దాసరిపల్లిలో త్వరలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి చెంచలబాబుయాదవ్, మండల కన్వీనరు బయ్యన్న, సర్పంచి గౌసే మొహిద్దీన్, మాజీ సర్పంచి జమ్మృత్ జాఫర్ మొహిద్దీన్, తహసీల్దారు సుభద్ర, ఎంపీడీ ఈశ్వరమ్మ, మాజీ ఎంపీపీ రవీంద్రబాబు, పలువురు తెదేపా, జనసేన, భాజప నాయకులు పాల్గొన్నారు.

# వ్యవసాయ వ్యర్థాలను తగులబెట్టడం పై రైతుల్లో ఆందోళన

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** వేరుశెనగ అవశేషాలు వంటి వ్యవసాయ అవశే షాలను నెల్లూరు జిల్లాలో కాల్చడం అనేది పర్యావరణ, ఆరోగ్య ప్రభా వాల గురించి పూర్తిగా తెలియని రైతులలో విస్తృతమైన పద్ధతి. ఈ పద్ధతి త్వరగా, ఖర్చుతో కూడుకు న్నదిగా అనిపించినప్పటికీ, ఇది వాతావరణంలోకి హానికరమైన



కాలుష్య కారకాలతో నిండిన పొగను పెద్ద మొత్తంలో విడుదల చేస్తుంది, ఇది వాయు కాలుష్యానికి గణనీయంగా దోహదపడుతుంది. ఈ వ్యవసాయ భూములకు సమీపంలో నివసిస్తున్న గ్రామీణ సంఘాలు ఈ పద్ధతి యొక్క తక్షణ పరిణామాలను ఎదుర్కొంటున్నాయి. దట్టమైన పొగ గాలిని కలుషితం చేయడమే కాకుండా తీవ్రమైన ఆరోగ్య ప్రమాదాలను కూడా కలిగిస్తుంది, ముఖ్యంగా పిల్లలు, వృద్ధుల వంటి బలహీన సమూహాలకు, శ్వాసకోశ సమస్యలు, ఇతర వ్యాధులకు దారితీస్తుంది. ఇంకా, ఈ పొగ గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలను పెంచడం ద్వారా వాతావరణ మార్పుల యొక్క విస్తృత సమస్యను జోడిస్తుంది. ఈ సమస్యను పరిష్కరించడానికి అవశేష నిర్వహణ పద్ధతులను ప్రోత్సహించడం, రైతులకు అవగాహన కార్యక్రమాలను అందించడం, కఠినమైన నిబంధనలను అమలు చేయడం వంటి స్థిరమైన పద్ధతుల వైపు మళ్లడం అవసరం. కంపోస్ట్ చేయడం, సేంద్రియ ఎరువులుగా అవశేషాలను ఉపయోగించడం వంటి ప్రత్యామ్నాయ పద్ధతులను అవలంబించడం ద్వారా, మనం పర్యావరణం, గ్రామీణ వర్గాల ఆరోగ్యం రెండింటినీ రక్షించగలము.

# రూరల్‌లో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమం ప్రారంభం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా నేడు నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 34వ డివిజన్‌లో ప్రారంభించిన నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. గత ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి అనాలోచిత నిర్ణయాలవల్ల ఆంధ్ర రాష్ట్రం ఆర్థికంగా దివాళా తీసింది. రాష్ట్రంలో గత వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి కార్యక్రమాలు మరియు మన బిడ్డలకు ఉద్యోగాలు లేవు. పోలవరం, అమరావతి ఛిద్రమైన పరిస్థితి. అనేక రకాలుగా సర్వనాశనం అయిన ఆంధ్ర రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నారు నారా చంద్ర బాబు నాయుడు. అంతర్జాతీయ స్థాయిలో అమరావతిని నిర్మాణం చేస్తున్నారు. ఇంకాకుడా ప్రజల నుంచి సూచనలు, సలహాలు తీసుకుంటాం. పేదల ఆకలి తీర్చేందుకే 5 రూపాయలకే అన్న క్యాంటీన్లను ప్రారంభించారు. విజయవాడను వరదలు ముంచెత్తిన, 74 ఏళ్ళ వయస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కష్టపడిన తీరును ప్రపంచం అంతటా కూడా ప్రశంసించింది.

# సంక్షోభం అయినా.. సంక్షేమం ఆగదు

## పార్టీ సీనియర్ నాయకులు విష్ణువర్ధన్ రావు శర్మ

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం సంక్షోభంలో ఉన్నప్పటికీ సంక్షేమం మాత్రం ఆగదని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు విష్ణువర్ధన్ రావు శర్మ అన్నారు. బ్రహ్మదేవం గ్రామ పంచాయతీలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన హాజరయ్యారు. ఇంటింటికి వెళ్లి ఈ కార్యక్రమం యొక్క ఉద్దేశాన్ని వివరిస్తూ ప్రభుత్వం ఇచ్చిన కరపత్రాలు పంపిణీ చేశారు. వందరోజుల పరిపాలనలో రాష్ట్ర ప్రభుత్వం చేసిన మంచిని తెలియజేశారు. ఇది మంచి ప్రభుత్వం అనడానికి నిదర్శనంగా కరపత్రాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వాసుదేవరావు, సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అపోలో హాస్పిటల్‌లో ఫైజర్ అడల్ట్ వ్యాక్సినేషన్ సెంటర్ ప్రారంభం

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** వైద్య సేవల రంగంలో అగ్రగామిగా కొనసాగుతున్న అపోలో హాస్పిటల్స్, అడల్ట్ వ్యాక్సినేషన్ సెంటర్ల ఏర్పాటులో ముందుకు సాగుతుంది. అన్నీ అపోలో హాస్పిటల్స్‌లో వ్యాక్సినేషన్ సెంటర్లను ఏర్పాటు చేస్తుంది. తాజాగా నెల్లూరు అపోలో స్పెషాలిటీ హాస్పిటల్‌లో కూడా ఫైజర్ సంస్థ సహకారంతో వ్యాక్సినేషన్ సెంటర్ ను ఏర్పాటు చేసింది. ఫైజర్ సంస్థ ప్రతినిధులతో కలిసి అపోలో వైద్యులు శుక్రవారం ఈ వ్యాక్సినేషన్ కేంద్రాన్ని ప్రారంభించారు. అపోలో వైద్యులు డాక్టర్ శ్రీరాం సతీష్, డాక్టర్ బింధు మీనన్, డాక్టర్ ఏకే చక్రవర్తి, డాక్టర్ చిర్రా భక్తవత్సల రెడ్డిలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ.. ఫైజర్ సంస్థ సహకారంతో, అపోలో హాస్పిటల్స్ ఈ వ్యాక్సినేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ప్రధానంగా ఈ సెంటర్ వృద్ధుల కోసం ఏర్పాటు చేశామని, వృద్ధులు వివిధ వ్యాధుల బారిన పడకుండా ముందుగానే వ్యాక్సినేషన్ వేసుకునే అవకాశం ఉందన్నారు. న్యూమోకాకల్, ఇన్ ఫ్లూ ఎంజా, హ్యూమన్ పాపిల్లోమా వైరస్ (హెచ్‌పివి), హెపటైటిస్ ఏ, హెపటైటిస్ బీతో పాటూ టీకా ద్వారా నివారించగల అన్నీ వ్యాధులకు ఇక్కడ వ్యాక్సినేషన్‌లు అందుబాటులో ఉంటాయన్నారు. ముఖ్యంగా దీర్ఘకాలిక ఊపిరితిత్తుల వ్యాధి (సీఓపీడీ అండ్ ఆస్తమా), డయాబెటిస్, క్రానిక్ హార్ట్ డిసీజ్, క్రానిక్ కిడ్నీ డిసీజ్, క్యాన్సర్ తదితర ఇమ్యునో కాంప్రమైజ్డ్ పరిస్థితులు ఉన్న వ్యక్తులలో ముందస్తు వ్యాక్సినేషన్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వైద్యులు తెలియజేశారు. అపోలో హాస్పిటల్ మెడికల్ సర్వీసెస్ డైరెక్టర్ డాక్టర్ శ్రీరాం సతీష్




మాట్లాడుతూ అపోలో హాస్పిటల్‌కు వచ్చే రోగులకు సమగ్రమైన, నాణ్యమైన సంరక్షణ అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. జీవిత కాల వ్యాక్సినేషన్ అనేది వృద్ధుల జీవిత ప్రమాణాన్ని గణనీయంగా పెంచుతుందని, అందులో పెద్ద వారు వ్యాక్సినేషన్ తీసుకోవడానికి వివిధ పద్ధతుల్లో ప్రోత్సహిస్తున్నామని పేర్కొన్నారు. ఫైజర్ భాగస్వామ్యంతో ఏర్పాటు చేసిన ఈ వ్యాక్సినేషన్ సెంటర్ ద్వారా ప్రజారోగ్యాన్ని బలోపేతం చేయనున్నామని అన్నారు. ప్రజలు అపోలోలో ఏర్పాటు చేసిన ఈ వ్యాక్సినేషన్ సెంటర్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అపోలో వైద్యులు డాక్టర్ ఏ.దినేష్ రెడ్డి, డాక్టర్ ఎంసీఎస్ రెడ్డి, ఫైజర్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఈ రోడ్డు పూర్తయితే పొదలకూరుకు ఓ మహర్దశ



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని డి.కె మహిళా కళాశాల నుంచి డై కాస్ రోడ్డు వరకు 6 కోట్ల రూపాయలతో 5 కిలోమీటర్ల రోడ్డుకు శంకుస్థాపన చేసిన నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. ఈ రోడ్డు అత్యంత ప్రమాదమైన రోడ్డు. ప్రతి రోజు వేలాది వాహనాలు ఈ రోడ్డు గుండా వెళ్తుంటాయి. గత ప్రభుత్వంలో ఈ రోడ్డు కోసం ఎమ్మెల్యేగా అనేక ప్రయత్నాలు చేసిన నిధులు రాని పరిస్థితి. ఎక్కడపడితే అక్కడ గుంతలు, ఒక పక్క ఎత్తు ఒకపక్క క్రిందకు ఉంటుంది. ఈ రోడ్డు మీద ప్రజలు నరకం చూస్తూ వచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ సమస్యను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి చేసుకొనివెళ్లి, అధికారులతో మాట్లాడి నిధులు విడుదల చేయించాను. ఈ రోడ్డు పూర్తయితే పొదలకూరు రోడ్డుకు ఓ మహర్దశ వస్తుంది. రెండు నెలల్లో ఈ రోడ్డు ను పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలియజేశారు.

# పౌష్టికాహారంపట్ల సమాజాన్ని జాగృతం చేయాలి : సీడీపీఓ

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** అంగన్‌వాడీ కార్యకర్తలు తమ పరిధిలోని గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహార అవగాహన కల్పించడంతోపాటు పౌష్టికాహారం విషయంలో సమాజాన్ని జాగృతం చేయాలని ఆత్మకూరు ఐసిడిఎస్ సిడిపిఓ పి.సునీలత పిలుపునిచ్చారు. ఆత్మకూరులోని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయంలో ప్రాజెక్ట్‌స్థాయి ఆత్మకూరు, ఏఎస్‌పేట, సంగం, చేజర్ల మండలాలకు చెందిన అంగన్‌వాడీ కార్యకర్తలు, గర్భిణీలు, బాలింతలతో భారీ సదస్సు ఏర్పాటు చేశారు. పెద్ద ఎత్తున పౌష్టికాహార సదస్సును కూడా ఏర్పాటు చేశారు. పలువురు గర్భిణీలకు సాంప్రదాయతరహాలో చీర,సారెలతో శ్రీమంతం నిర్వహించారు. అనంతరం సదస్సులో సునీలత ప్రసంగిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు, ఐసిడిఎస్ ప్రాజెక్ట్‌డైరెక్టర్ హేనాసుజన్ ఆదేశాల మేరకు ఈనెల 1వతేదీ నుండి పౌష్టికాహార మాసోత్సవాలను వాడవాడలా, గ్రామగ్రామాన నిర్వహిస్తున్నామని, అంగన్‌వాడీ కార్యకర్తలు పౌష్టికాహార ప్రదర్శనలు, ర్యాలీలు, శ్రీమంతం, అన్నప్రాసన కార్యక్రమాలు తదితరాలన్నింటిని నిర్వహిస్తూ గర్భిణీలకు, బాలింతలకు పౌష్టికాహారం పట్ల అవగాహన కల్పిస్తున్నారని సునీలత పేర్కొన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు ఇదేవిదంగా నిరంతరప్రక్రియగా తమ పరిధిలోని గర్భిణీలు, బాలింతలు, మహిళలకు పౌష్టికాహారం గురించి అవగాహన కల్పిస్తూ వారిని చైతన్యపరచాలని, అందరూ పౌష్టికాహారం వినియోగించుకొని ఆరోగ్యవంతంగా ఉండేలా చూడాలని ఆమె పిలుపునిచ్చారు. గర్భిణీలు, బాలింతలు కూడా తాము ముమ్మరంగా నిర్వహించే కార్యక్రమాల సారాంశం ప్రకారం పౌష్టికాహారం ఆవశ్యకత, ప్రయోజనాలు గురించి తగు పరిజ్ఞానం పొందాలని, తప్పకుండా పోషకవిలువల ఆహారాన్ని తీసుకోవాలని సునీలత కోరారు. గర్భిణీలు పౌష్టికాహారం సక్రమంగా తీసుకుంటే బాలింతగా తల్లీ, బిడ్డా అత్యంత ఆరోగ్యవంతంగా ఉంటారని, రక్తహీనతకు గురికాకుండా ఉండగలరని సిడిపిఓ పేర్కొన్నారు. తమకు అందుబాటులో లభించే పోషకవిలువల ఆహారపదార్థాలను నిర్లక్ష్యం చేయకుండా భుజించాలని సునీలత కోరారు. ఈకార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు ఎం.రత్నమ్మ, ఎన్.నాగేశ్వరమ్మ, ఎన్.కేశవరత్నమ్మ, జి.కస్తూరి, పి.విజయలక్ష్మి,



పి.రమాదేవి, సురేఖ, పద్మావతి, కార్యాలయ సిబ్బంది కరీమా, మహాలక్ష్మి, జ్యోతి, ఆత్మకూరు అర్బన్, రూరల్, ఏఎస్‌పేట, సంగం, చేజర్ల మండలాలకు చెందిన అంగన్‌వాడీ కార్యకర్తలు, పలువురు గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## రాపూరు ఎస్ఐగా వెంకట రాజేష్ బాధ్యతలు

**రాపూరు, మేజర్‌న్యూస్ :** రాపూరు నూతన ఎస్ఐగా ఎం.వెంకట రాజేష్ బాధ్యతలు స్వీకరించారు. ఆయన నెల్లూరు విఆర్ నుండి రాపూరుకు బదిలీ పై వచ్చారు. గతంలో ఆయన వెంకటగిరి ఎస్ఐగా పని చేసారు. బాధ్యతలు చేపట్టిన ఆయన మాట్లాడుతూ.. మండలంలో శాంతి భద్రతల పూర్తి స్థాయిలో పర్యవేక్షిస్తామన్నారు.ఫ్రెండ్లీ పోలీసింగ్‌ను పక్కాగా అమలు చేస్తామన్నారు. మండల ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటామన్నారు. నూతన ఎస్ఐకి పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.



## మర్రిపాడులో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమం



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన మర్రిపాడులో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు అయినా సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు, మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి సూచనలు మేరకు మర్రిపాడు మండలంలోని 17 సచివాలయ పరిధిలో ప్రభుత్వ 100 రోజుల పరిపాలన వివరిస్తూ శుక్రవారం ఇంటింటికి కరపత్రాలను పంపిణీ చేశారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులు ఉన్నా, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నారనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో పరిమి నాగమణి గ్రామ సర్పంచ్ ఎస్‌కే బీబిజాన్, ఉపసర్పంచ్ గంగవరపు చెన్నప్ప నాయుడు, గ్రామ టిడిపి అధ్యక్షులు శాఖాపురం.సురేష్, తెలుగుదేశం మైనార్టీ నాయకులు సయ్యద్ గౌస్ బాషా, మానం హనుమయ్య, సయ్యద్ జిలాని, షేక్ జానీ, టి.నరేష్, టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ నాయకుడు మృతికి కంభం సంతాపం



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలంలోని పడమటినాయుడు పల్లిలో మృతి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు రహంతుల్లా కుటుంబానికి ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి సంతాపం తెలిపారు. రహంతుల్లా మృతి తెలుసుకుని గ్రామానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. తాను రాజకీయలలో వచ్చినప్పటి నుండి స్నేహితుడిగా ప్రతి విషయంలో తనకు సహకరించారని గుర్తు చేసుకుని తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. తాను మంచి స్నేహితుడిని కోల్పోయానని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

## బైకు బోల్తా.. ఇద్దరికి గాయాలు

**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలం నెల్లూరు-ముంబై జాతీయ రహదారిపై నందవరం కూడలి సమీపాన గురువారం రాత్రి ఓ బైకు అదుపుతప్పి బోల్తా పడింది. బైక్ పై ప్రయాణిస్తున్న ఇద్దరు స్వల్పగాయాలతో బయటపడ్డారు. డిసిపల్లి నుండి నందవరం కూడలి వైపుకు వస్తున్న సమయంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. అనంతరం స్వల్ప గాయాలతో బయటపడ్డ వ్యక్తులు నందవరం నెల్లూరు- ముంబై హైవేకు అనుకొని ఉన్న జామాయిల్ పొట్టు ఫ్యాక్టరీలో పనిచేసే కూలీలుగా స్థానికులు గుర్తించారు. సమయానికి అటువైపు ఎటువంటి వాహనాలు రాకపోవడంతో ప్రాణాపాయం తప్పిందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## పోషక మాసోత్సవాలను సద్వినియోగం చేసుకోండి

**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** వెంకటాచలం మండలంలోని ఈదమేపల్లి సచివాలయ మునకు సంబంధించి జంగాలపల్లి గ్రామంలో పోషకాహార మాసోత్సవాలను నిర్వహించారు, ఐసిడిఎస్, సిడిపిఓ, సూపర్వైజర్ బి.పద్మజ మాట్లాడుతూ.. గర్భవతులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. ఆకుకూరలు కూరగాయలు తృణధాన్యాలు తీసుకుంటే గర్భిణీలకు రక్తహీనత తగ్గుతుంది అన్నారు. తక్కువ ఖర్చుతో పౌష్టికాహారం తయారు చేసుకునే విధానాన్ని వివరించారు, అనంతరం గర్భిణీలకు శ్రీమంతాలను నిర్వహించి పౌష్టికాహారం అందజేశారు, ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం జి సుభాషిని, ఆదాని ఫౌండెన్ వై.కృష్ణవేణి, ప్రధానోపాధ్యాయులు శ్రీహరి, అంగన్వాడి కార్యకర్తలు, యు.పద్మావతి, జి.కవిత,పి. సౌజన్య, ఎస్. రామ తులసమ్మ,కే.అనుజ పాల్గొన్నారు.



# ముమ్మరంగా 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని వాడవాడలా, మండలంలోని గ్రామగ్రామాన శుక్రవారం ఇదిమంచిప్రభుత్వం అనే కార్యక్రమాన్ని ముమ్మరంగా నిర్వహించారు. తెలుగుదేశం ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సచివాలయ సిబ్బంది ఇంటింటికెళ్ళి తెలుగుదేశం ప్రభుత్వం 100రోజుల పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించే కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. 100రోజుల పాలనలో తెలుగుదేశం ప్రభుత్వం పెన్షన్‌పెంపు, ఇంటింటా 1వతేదీనాడే పంపిణీ, ఉద్యోగులకు 1వతేదీ నాడే జీతాలు, మెగాడిఎస్సి, ల్యాండ్‌టైటిల్‌యాక్ట్ రద్దు అమరావతిలో పనులు ప్రారంభం, రోడ్లనిర్మాణాలకు శ్రీకారం తదితర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలుచేశారని తెలుగుదేశం నాయకులు, ప్రజాప్రతినిధులు ప్రజలకు వివరించారు. ఆత్మకూరు పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, రాష్ట్ర తెలుగుమహిళ కార్యదర్శి పులిమి శైలజారెడ్డి, మండల టిడిపి అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు సుంకర పెంచలచౌదరి, కేతా విజయభాస్కరరెడ్డి,



ఆయా గ్రామాల, వార్డుల తెలుగుదేశం నాయకులు, సచివాలయ సిబ్బంది ఈకార్యక్రమాన్ని నిర్వహించారు. వారు ఇంటింటికెళ్ళి ప్రజలకు ప్రభుత్వం విడుదల చేసిన 100రోజుల పాలనా వివరాలను తెలిపే కరపత్రాలను పంపిణీ చేయడంతోపాటు వివరాలను తెలిపారు.

# ఆదాని ఫౌండేషన్ కృష్ణపట్నం పోర్టు స్టడీ మెటీరియల్ సాయం



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** అదాని ఫౌండేషన్ కృష్ణపట్నం పోర్ట్ సౌజన్యంతో కృష్ణపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆదాని ఫౌండేషన్ ప్రతినిధి రాజేష్ రంజన్ మాట్లాడుతూ.. పదవ తరగతి విద్యార్థులు రాబోయే పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా పాటశాల అభివృద్ధి కోసం ఆధాని ఫౌండేషన్ – కృష్ణపట్నం పోర్టు సహాయం చేయడంలో ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారు అని అన్నారు. స్టడీ మెటీరియల్ అందుకున్న విద్యార్థిని విద్యార్థులు మాట్లాడుతూ బాగా కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధిస్తాం అని చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆదాని ఫౌండేషన్ ప్రతినిధులకి తమ కృతజ్ఞతలు తెలియజేసారు. స్కూల్ హెడ్మాస్టర్ సరళ మాట్లాడుతూ.. పాఠశాలల అభివృద్ధి కోసం స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సహాయం చేస్తున్న ఆదాని ఫౌండేషన్ – కృష్ణపట్నం పోర్టు యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఆదాని ఫౌండేషన్ మృత్యుంజయ రామ్, గణేష్ శర్మ, విద్యార్థుల తల్లిదండ్రుల కమిటీ సభ్యులు పాల్లోన్నారు.

## రెండో పట్టణ స్టేషన్ పరిధిలో కార్టన్సెర్చ్

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డివిజన్ పోలీస్ అధికారి శ్రీధర్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం బాలకృష్ణ రెడ్డి నగర్ తుఫాన్ నగర్ వెంగళరావు నగర్‌లో తొమ్మిది మంది ఎస్ఐలు నలుగురు సిఐలతో కలిసి కార్టన్ సెర్చ్ నిర్వహించారు. అనంతరం కావలి డివిజన్ పోలీస్ అధికారి శ్రీధర్ మాట్లాడుతూ.. కావలి పట్టణంలోని నిర్వహించిన ఈ సెర్చ్‌లో సుమారు పత్రాలు లేని 80 బైకులు ఆటోలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ బైకుల్లో సరైన పత్రాలు చూపించి వాహన యజమానులు పోలీస్ స్టేషన్కు వచ్చి తీసుకెళ్లొచ్చు అని తెలిపారు. అలాగే ఈ కార్టన్ సెర్చ్ కొనసాగుతూ ఉంటుందని, ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరిగిన, గంజాయి అక్రమరవాణా, అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తులుఉంటే ప్రజలు పోలీసులకు తెలపాలని, గంజాయి, అసాంఘిక కార్యకలాపాలు చేస్తున్న వారిపై ఉక్కుపాదం మోపుతామనివారు తెలిపారు. పట్టణ, డివిజన్ ప్రాంత ప్రజలు ప్రశాంతంగా ఉండాలని తమకు కొత్త వ్యక్తులు ఎవరైనా అనుమానాస్పదంగా సంచరిస్తే పోలీసులకు తెలియజేయాలని, యువత మత్తు మందుకు బానిసకాకుండా మంచి చదువులు చదువుకొని ఉన్నత స్థితిలో ఉండాలని యువత అనుకుంటే సాధించలేని అంటూఏమీ లేదని యువత దేశానికే వెన్నుముకని ప్రతి ఒక్కరు కూడా మంచి అలవాట్లు అలవర్చుకొని సమాజానికి ఉపయోగపడే విధంగా జీవించాలని వారు కోరారు.

## తిరుమల ప్రసాదాన్ని అపవిత్రం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి : మిడతల రమేష్

**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** కమిషన్లకు కక్కుతిపడి తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీ వెంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదంలో జంతు కళేబరాలు నుంచి వచ్చే కొవ్వును ఉపయోగించిన గత అధికారులు, పాలకులపై చర్యలు తీసుకోవాలని బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు రామిశెట్టి మోహన్ బాబు ఆధ్వర్యంలో బుచ్చిరెడ్డిపాలెం మండల తహసిల్దార్ అంబటి వెంకటేశ్వర్లుకి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నమామి గంగే రాష్ట్ర ప్రముఖ మిడతల రమేష్ మాట్లాడుతూ.. తిరుమల ప్రసాదాన్ని అపవిత్రం చేసిన అధికారులు నాయకులు పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి కాసా శ్రీనివాసులు, ఓబిసిమోర్చా జిల్లా కార్యదర్శి సోమ లక్ష్మయ్య, బీజేవైఎం మున్సిపాలిటీ అధ్యక్షుడు గోలి సురేంద్ర, మున్సిపాలిటీ కార్యదర్శి కోణం శ్రీనివాసులు, బిజెపి నాయకులు పోలిశెట్టి శ్రీనివాసులు, సందల తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

## దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి : సీపీఎం

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో దోమలు విపరీతంగా సంచరిస్తున్నాయని వీటిని నిర్మూలించేందుకు తగిన చర్యలు చేపట్టాలని శుక్రవారం సిపిఎం ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్ కుమార్ వినతిపత్రం అందించారు. అనంతరం సిపిఎం పట్టణ కార్యదర్శి పెంచలయ్య మాట్లాడుతూ.. పట్టణంలో దోమలు విపరీతంగా ఉన్నాయని, వీటి వలన సాయంత్రం 6 గంటల నుండి పట్టణ వీధుల్లో మరియు ట్రంకు రోడ్లో ప్రజలు తిరగలేని స్థితిలో ఉన్నారని ముఖ్యంగా ఈ దోమల వలన పెద్దలకు ,పిల్లలకు అనేకమైన అంటూ వ్యాధులు ప్రబలుతున్నాయని పట్టణంలో ప్రజలను ఈ దోమలు పట్టిపీడిస్తున్నాయని తెలిపారు. దోమల వలన ప్రజలు ఇప్పటికే ఇబ్బందులు గురవుతున్నారని, ఈ దోమల కారణంగా రకరకాల వ్యాధులు ప్రభులే ప్రమాదం ఉందని ముందువస్తు చర్యగా దోమల నివారణ చేపట్టాలని, అలాగే కలుషితం లేని మంచినీరు ప్రతిరోజు ప్రజలకు అందించాలని వారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు జి.మధుసూదన్ రావు బి.కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## 'ఇది మంచి ప్రభుత్వం'లో సచివాలయ సిబ్బంది

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం ప్రభుత్వ 100రోజుల పాలన గురించి రూపొందించిన ఇదిమంచిప్రభుత్వం కార్యక్రమాన్ని సచివాలయాల సిబ్బంది శుక్రవారం ముమ్మరంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలోని ఇరిగేషన్ సచివాలయ విఆర్వో సోమా విజయలక్ష్మి, వెల్ఫేర్‌అసిస్టెంట్ ప్రమీలారాణి తదితరులు తమ పరిధిలోని ఇంటింటికెళ్ళి ప్రభుత్వం విడుదల చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల వివరాలను తెలిపే కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేసి వివరించారు. మున్సిపల్ పరిధిలోని, మండలంలోని గ్రామాల్లోని సచివాలయాల సిబ్బంది కూడా ఇంటింటికెళ్ళి కరపత్రాలను పంపిణీ చేశారు.

## ఆత్మకూరు ఎస్ఐగా సాయిప్రసాద్ బాధ్యతల స్వీకరణ

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో ఎస్ఐ3గా నియమితులైన ఎస్.సాయిప్రసాద్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో సాయిప్రసాద్ ఇక్కడే ఎస్ఐగా పనిచేస్తుండగా ఎన్నికల సందర్భంగా గుంటూరు జిల్లాకు బదిలీ అయ్యారు. తాజాగా ఆత్మకూరు ఎస్ఐగా నియమితులు కావడంతో ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటికే ఎస్ఐ1గా షేక్ జిలానీ, ఎస్ఐ2గా కాసా శ్రీనివాసులురెడ్డిలు నియమితులై బాధ్యతలు స్వీకరించగా తాజాగా సాయిప్రసాద్ కూడా ఎస్ఐ3గా నియమితులయ్యారు. సాయిప్రసాద్ స్థానిక ఎస్ఐ జిలానీని కలిసి అభినందించగా ఆయన కూడా అభినందించారు. సాయిప్రసాద్‌ను స్తానిక పోలీస్ సిబ్బంది, వివిధ ప్రజాసంఘాల ప్రతినిధులు అభినందించి స్వాగతించారు.

## విశ్వకర్మ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం విశ్వకర్మ పథకాన్ని లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు నెల్లూరు రీజనల్ కార్యాలయ చీఫ్ మేనేజరు ఆంజనేయులు పేర్కొన్నారు. ఉదయగిరిలోని బ్యాంకు శాఖలో శుక్రవారం లబ్దిదారులతో రుణ అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఎం విశ్వకర్మ పోర్టల్ లో నమోదు చేసుకున్న చేతి వృత్తుల లబ్ధిదారులకు వారి పనులను బట్టి రూ.25 వేలు నుంచి రూ. లక్ష వరకు బ్యాంకు నుంచి రుణం ఇవ్వటం జరుగుతుందన్నారు. తీసుకున్న రుణాన్ని సకాలంలో నిర్దేశించిన వాయిదాల పద్ధతిలో చెల్లిస్తే అనంతరం రెట్టింపు రుణం బ్యాంకులు మంజూరు చేస్తాయన్నారు. తీసుకున్న రుణానికి సంబంధించి 13 శాతం వడ్డీకాగా 8 శాతం కేంద్ర ప్రభుత్వం లబ్దిదారుల ఖాతాలకే వడ్డీ రాయితీని జమ చేస్తుందన్నారు. లబ్దిదారులకు అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని జీవనోపాధులను మెరుగు పరుచుకోవాలన్నారు. రుణాల మంజూరు, తిరిగి చెల్లించే విధానాలను లబ్దిదారులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బ్యాంకు మేనేజరు చంద్రమౌళి, సహాయ మేనేజరు ధనబాబు, క్షేత్రాధికారి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## శిక్షకులకు ధ్రువపత్రాలు పంపిణీ

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** పీఎం విశ్వకర్మ ప్రథమ వార్షికోత్సవ సంబరాలను స్థానిక నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్లో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాక్ ద్వారా శిక్షణ పొందిన పలువురు అభ్యర్థులకు ఎంపీడీవో ఈశ్వరమ్మ చేతులమీదుగా ధ్రువపత్రాలను పంపిణీ చేశారు. అలాగే ప్రధాని నరేంద్రమోదీ ప్రసంగాన్ని ప్రొజెక్టరు ద్వారా వీక్షించే ఏర్పాట్లు చేశారు. శిక్షణ పొంది ధ్రువపత్రాలు రానివారు. డబ్బులు పడనివారు సంప్రదించాల్సిన విషయాలపై హైదరాబాద్ ఎన్ఎస్డీసీ నుంచి వచ్చిన విజయరాజు సందేహాలను, పీఎం విశ్వకర్మ పథకానికి సంబంధించిన విషయాలను క్షుణ్ణంగా వివరించారు. కార్యక్రమంలో న్యాక్ సహాయ డైరెక్టరు ప్రశాంతి, ఉదయగిరి ఇన్చార్జి ఎల్.ప్రకాష్, సురేష్, నారాయణ, శివశంకర్, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## బైకు, ఆటో ఢీ పాప మృతి

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఆటో, మోటారు బైక్ ఢీకొన్న ఘటనలో ఏడాది పాప మృతిచెందిన ఘటన గురువారం రాత్రి ఉదయగిరి శివారు ప్రాంతంలోని గండిపాళెం మార్గంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు తిరుమలాపురం ఎస్టీ కాలనీకి చెందిన బాలవెంగయ్య, వెంగమ్మలు తమ ఏడాది పాప నాగమణిని వెంటబెట్టుకొని మోటారు బైక్ పై ఉదయగిరికి వచ్చారు పనులు ముగించుకొని పాపను బైక్పై ముందు కూర్చోబెట్టుకొని ఇంటికి వెళుతున్నారు. గండిపాళెం మార్గంలోని వ్యవసాయ కళాశాల సమీపంలో చెక్ డ్యామ్ వద్దకు వెళ్లేసరికి ముందుగా వేగంగా వెళుతున్న ఆటో డ్రైవర్ అకస్మాత్తుగా బ్రేక్ వేసి ఆటోను రోడ్డుకు అడ్డంగా తిప్పాడు. వెనుక వస్తున్న మోటారు బైక్ అదుపుతప్పి ఆటోను ఢీకొట్టింది. దాంతో బైక్ పై ముందున్న పాప నాగమణి ఎగిరి రోడ్డుపై పడి తీవ్రగాయాలయ్యాయి. వెంటనే ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించి ప్రథమ చికిత్స చేయించారు. పాప ఆరోగ్య పరిస్థితి విషమంగా మారడంతో మెరుగైన వైద్యం కోసం నెల్లూరుకు తరలించారు. అక్కడ వైద్యశాలకు వెళ్లగా మృతిచెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. దాంతో పాప మృతదేహాన్ని తిరిగి ఉదయగిరి తీసుకొచ్చారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. పాప మృతదేహానికి పోస్టుమార్టం చేయించి తల్లిదండ్రులకు అప్పగించారు. ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## హోరా హోరీగా ఎస్‌జీఎఫ్ ఎంపికలు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానం నందు మండల స్థాయి క్రీడా ఎంపికలు పోటా పోటీగా జరుగుచున్నవి. అండర్ 17, అండర్ 14 బాల బాలికల విభాగంలో కబడ్డీ, షటిల్ బ్యాడ్మింటన్, యోగ ఎంపికలు జరిగినవి. ఈ ఎంపిక కాబడిన క్రీడాకారులు ఇదే మైదానంలోసోమవారం నుంచి నియోజకవర్గ స్థాయిలో జరిగే ఎంపికలలో పాల్గొనడం జరుగుతుంది. అదేవిధంగా రేపు అనగా 21-9-2024వ తేదీన వాలీబాల్ కోకో చెస్ ఎంపికలు మండల స్థాయిలో జరుగును. పై కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు అయినటువంటి ఎన్.ప్రభాకర్ రెడ్డి, వెలుగోటి కృష్ణ, ఎం.తిరుపాల్రెడ్డి, ఆర్.అంజయ్య, రజిని విలాసిని, సుమలత, మాచర్ల న్యాయ నిర్ణయేతలుగా వ్యవహరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పర్యవేక్షకులుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెర్లదిన్నె మాల కొండయ్య వ్యవహరించారు.

# ప్రసాదాన్ని అపవిత్రం చేసిన వారికి పుట్టగతులుండవ్

**- ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే మేకపాటి**



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** కలియుగ కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి ప్రసాదాన్ని అపవిత్రం చేసిన వారికి పుట్టగతులు ఉండవని ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. ఆయన శుక్రవారం మర్రిపాడులోని తన సొంత నివాసంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ఐదేళ్ల ప్రభుత్వంలో పనిచేసిన ముఖ్యమంత్రికి పరిపాలన విధానం తెలియదని ఎద్దేవా చేశారు. కనీసం కార్యకర్తగాని ఒక ఎమ్మెల్యే గాని ఒక ఎంపీ గాని మాట్లాడటానికి వెళితే దగ్గర తీసిన పాపాన పోలేదన్నారు. కేవలం ఆ పదిమందికి మాత్రమే ప్రాధాన్యత ఇచ్చి కోట్ల రూపాయలను వెనకేసే విధంగా చేశారే తప్ప ప్రజలకు నాయకులకు కార్యకర్తలకు ఉపయోగపడిన దాఖలాలు లేవని గుర్తు చేశారు. ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 100 రోజు పాలనలో ప్రజల మన్నన పొందారున్నారు. వరదలు వచ్చిన జిల్లాల్లో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వారి కష్టాలను కేంద్రానికి తెలియజేసి ఆదుకుంటుంటే బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారే తప్ప మరో విధంగా ఆలోచించలేదన్నారు. పరిపాలన విధానం తెలియలేదు కాబట్టి ప్రజలు బుద్ధి చెప్పి కేవలం 11 సీట్లు మాత్రమే ఇచ్చారన్నారు. వైసీపీలో ఇమడలేక చాలామంది ప్రధాన పాత్ర పోషించే వ్యక్తులు కూడా పార్టీని వీడుతున్నారన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉంటారన్నారు. ఏ ఒక్క కార్యకర్త కానీ నాయకుడు కానీ ఎమ్మెల్యే కానీ ఎంపీ కానీ వెళ్లినప్పటికీ చంద్రబాబు నాయుడు కావచ్చు, కుమారుడు లోకేష్ బాబు కావచ్చు ఇద్దరిలో ఎవరైనా సరే కూర్చోబెట్టి మాట్లాడి పంపిస్తారే తప్ప ఇక వెళ్లి రండి అని చెప్పరు అన్నారు. అందుకే ప్రజలు పట్టం కట్టి పరిపాలన తెలిసిన వ్యక్తిని ఆదరించారన్నారు.

# వంద రోజుల పాలన రాష్ట్ర ప్రజలకు ఎంతో సంతోషాన్నిచ్చింది : ఎమ్మెల్యే




**కావలి, మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రజా ప్రభుత్వ పాలన అభివృద్ధి దిశగా ఎన్నో అడుగులు వేసిందని, వంద రోజుల పాలన అత్యద్భుతమని కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమం, అభివృద్ధిపై ప్రజలకు వివరిస్తూ, రాబోయే రోజుల్లో చేపట్టబోయే కార్యక్రమాలను వివరిస్తూ, శుక్రవారం కావలి పట్టణంలోని 26వ వార్డులో 'ఇది మంచి ప్రభుత్వం' అనే కార్యక్రమం పేరుతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. వార్డుకు హాజరైన ఆయనకు స్థానిక నాయకులు గజమాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ప్రజల్లోఉన్న అభద్రతా భావం తొలగిపోయిందని, స్వేచ్ఛగా జీవిస్తున్నారని తెలిపారు. ఏరోజు జీతాలు వస్తాయో తెలియని ఉద్యోగుల, పెన్షన్‌దారుల జీతాలు ఠంఛనుగా ఒకటినే జమ చేస్తున్నామన్నారు. అరకొర పింఛన్ స్థానంలో పెంచిన పెన్షన్ నేరుగా లబ్ధిదారుల ఇంటికే పంపిణీ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. అన్నా క్యాంటీన్లకు అయిదేళ్ల గ్రహణం వీడి పేదోడి ఆకలి తీర్చుతూ కళకళ లాడుతున్నాయన్నారు. ఖాళీ ఖజానా నుంచి మళ్లీ ఆర్థిక పరిపుష్టి దిశగా పంచాయతీలు పయనం సాగుతుందన్నారు. ఈ వంద రోజుల్లో పంచాయతీలకు కోట్ల రూపాయల ఆర్థిక సంఘం నిధులు జమ చేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో సూపర్‌సిక్స్ పథకాలు ప్రకటించిందని, అందులో ఒక్కో హామీని వడివడిగా అమలుచేస్తోందన్నారు. ఇప్పటికే పింఛన్ల పెంపు అమలు చేసిందన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయడం జరిగిందన్నారు. డిఎస్సీ ప్రకటించడం జరిగిందన్నారు. అలాగే విజయవాడ వరద బాధితులకు సత్వర సహాయక చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్, మున్సిపల్ డిఈ సాయి రామ్, కావలి పట్టణ అధ్యక్షుడు గుత్తికొండ కిషోర్ బాబు, గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, జ్యోతి బాబు రావు, పోతుగంటి అలేఖ్య, గంగినేని వెంకటేశ్వర్లు, బీజేపీ పట్టణ అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందం, జనసేన నాయకులు పొబ్బా సాయి విఠల్, టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలి : సీఐ

**నెల్లూరు (విద్య), మేజర్‌న్యూస్ :** అవసరాలు, సౌకర్యాలు, విలాసాల మధ్య తేడా తెలుసుకొని సైబర్ నేరాలు పట్ల అవగాహన పెంచుకొని అప్రమత్తంగా ఉండాలని నెల్లూరు మహిళా పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ఎన్.రామారావు అన్నారు. శుక్రవారం నెల్లూరు నగరంలోనిదొడ్ల కౌసల్యమ్మ ప్రభుత్వ జూనియర్ కళాశాల హాస్టల్‌లో బాలికలు తప్పి పోవడంపై ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో పాల్గొన్న ఆయన, అనవసరమైన ఆకర్షణలకు గురై, చెడు మార్గంలో ప్రయాణించి చివరకు ఆత్మహత్యలకు, హత్యలకు గురౌతున్న ఎంతోమంది ఆడవాళ్లను మనం సమాజంలో చూస్తున్నామని, సెల్ ఫోన్లు, లోన్ యాప్స్, మాదక ద్రవ్యాలకు దూరంగా జీవితాన్ని మలుచుకోవాలని విద్యార్థినులకు ఉద్బోధించారు. తమ కుటుంబాల్ని, బాధ్యతల్ని నిరంతరం గుర్తు చేసుకుంటూ, ఉన్నత లక్ష్యాలను చేరుకునే విధంగా ప్రవర్తించినప్పుడే మనం చెడు వ్యసనాలకి బలికాకుండా బ్రతకడం సాధ్యమౌతుందని కళాశాల ప్రిన్సిపాల్, ఇంటర్మీడియెట్ బోర్డు ప్రాంతీయ పర్యవేక్షణాధికారి డాక్టర్ ఏ.శ్రీనివాసులు విద్యార్థినులకు హితవు చెప్పారు. సమాజంలో ఎవ్వరూ మనల్ని ఇబ్బంది పాలు చేయరని, దృఢంగా ఉండేలా విద్యార్థినులు తమ మనస్తత్వాన్ని రూపుదిద్దుకోవాలని హాస్టల్ డిప్యూటీ వార్డెన్‌జి.కరుణ కుమారి పేర్కొన్నారు. అమ్మాయిలు కూడా నైతికంగా బలంగా ఉండి, అబ్బాయిల జీవితాలను నాశనం చేయకూడదని మరో డిప్యూటీ వార్డెన్, హిందీ లెక్చరర్ వైటీఎస్ శ్రీదేవి ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ కమిటీ మెంబర్లు ప్రసన్న, పూర్ణచంద్రకుమారి, విజయలక్ష్మి, సుధారాణి, హాస్టల్ సూపర్ వైజర్ యమున, కేర్ టేకర్ గౌతమిలతో బాటు హాస్టల్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ రాజరాజేశ్వరి దేవస్థానం అన్నదానానికి విరాళం అందజేత

**నెల్లూరు (కల్చరల్), మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని దర్గామిట్టల వెలసిన శ్రీ శ్రీ రాజరాజేశ్వరి దేవస్థానంలో అన్నదాన పథకానికి కారణం దొరబాబు 50,000 రూపాయలను రాయప్పనేని విజయ్ కుమార్ 50,000 రూపాయలను దేవస్థానం ఈవో జే. వెంకటసుబ్బయ్యకు అందజేసినట్లు శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అర్చకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




## ఇరువర్గాలు టీడీపీ కార్యకర్తలే

**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** అనంతసాగరం మండలం మంచాలపల్లి గ్రామంలో ఇరు వర్గాల మధ్య జరిగిన దాడులను తప్పుగా వక్రీకరించరాదని టీడీపీ సీనియర్ నాయకుడు సద్ద రాజారెడ్డి అన్నారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నీలం అంజయ్య, కొమ్మూరు అంజయ్య ఇరువురు టిడిపి కార్యకర్తలే అని మురుగునీటి వివాదం చిలికి చిలికి ఇరువురి పై కేసులు నమోదు అయ్యేలా చేసిందని ఆయన అన్నారు. వివాదం తమ టిడిపి కుటుంబ సమస్యని తామే పరిష్కరించుకుంటామని తెలిపారు. ఇదిలా ఉంటే చిన్నపాటి వాగ్వివాదం ఘర్షణకు తావిచ్చి కేసు నమోదు అవ్వడం వెనుక వర్గ విభేదాలే అని ఆరోపణలు ఉన్నాయి.వరికుంటపాడు గ్రామానికి చెందిన పాతపాటి మధుసూదన్ రెడ్డి వర్గీయులకు మంచాలపల్లి గ్రామ నాయకుడు సద్ద రాజారెడ్డికి వర్గ పోరు నడుస్తోందని విమర్శలు వినవస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ప్రతి చిన్న విషయాన్ని రాద్ధాంతం చేసి ఒకరిపై ఒకరు విమర్శలు, వాగ్వివాదాలు, గొడవలకు కారణం అవుతోందని గ్రామంలో సర్వత్ర అభిప్రాయం వ్యక్తం అవుతుంది. ఫిర్యాదులపై అనంతసాగరం ఎస్సై సూర్య ప్రకాష్ రెడ్డిని వివరణ కోరగా ఇరు వర్గాలపై కేసు నమోదు చేశామని ఆయన తెలిపారు.

### సంగం బ్యారేజ్‌కి గౌతమ్ రెడ్డి

## పేరు మార్చడం దారుణం : బాల అంకి రెడ్డి



**సంఘం, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు ప్రజల మన్ననలు పొంది విశేష ఆదరాభిమానాలతో రెండు మార్లు ఎమ్మె ల్యేగా అత్యధిక మెజారిటితో విజయం సాధించిన దివంగత మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి పేరును సంగం బ్యారేజ్ కి పెట్టడం సముచితమని ఆ పేరును మార్చాలని కూటమి ప్రభుత్వ నిర్ణయం దారుణమని వైఎస్సార్సీపీ నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ బాల అంకి రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన బుధవారం మాట్లాడుతూ.. బ్యారేజ్ నిర్మాణ పనులు వేగవంతం చేయడంలో అప్పట్లో మంత్రిగా గౌతమ్ రెడ్డి విశేష కృషి చేశారన్నారు. చిన్నవయసులోనే మంత్రిగా, ప్రతిపక్ష ఎమ్మెల్యేగా అన్ని రాజకీయ పార్టీల నుంచి మంచి పేరు తెచ్చుకున్నారన్నారు. ఆయన మృతి చెందిన సమయంలో పట్టణం లో ఏర్పాటు చేసిన సంస్మరణ సభలో ప్రతిపక్ష పార్టీకి చెందిన నాయకులు హాజరై ఆయనకు ఘన నివాళి అర్పించిన విషయాన్ని గుర్తుంచుకోవాలని, అందరికి మంచి చేసిన అలాంటి వ్యక్తి పేరును బ్యారేజ్‌కి కొన సాగించేలా ప్రతి ఒక్కరూ నిర్ణయం తీసుకోవాలన్నారు. అజాత శత్రువుగా గుర్తింపబడ్డారని అటువంటి గౌతమ్‌రెడ్డి పేరును బ్యారేజ్‌కి తొలగించడం మంచి పరిణామం కాదని ఆయన అన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం తన నిర్ణయం మార్చుకోవాలని బాల అంకి రెడ్డి హితవు పలికారు.

## ప్రాథమిక పాఠశాలలో స్వచ్ఛత హీ సేవ

**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ యూనిట్-4 ఆధ్వర్యంలో కాకుటూరులోని ప్రాథమిక పాఠశాలలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా ఎన్ఎస్ఎస్ యూనిట్-4 వాలంటీర్స్ విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత అంశాలపై అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా విద్యార్థులుకు చేతులు శుభ్రంగా కడుక్కోవడం, ఆహారపు అలవాట్లు, పోషకాహార విలువలు కలిగిన పదార్థాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఆయాలకి విద్యార్థులకు సంబంధించిన వ్యక్తిగత పరిశుభ్రత అంశాల్లో తీసుకోవాల్సినటువంటి జాగ్రత్తలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఫోర్ పోగ్రామ్ అధికారి డాక్టర్ బీవీ సుబ్బారెడ్డి ప్రాథమిక పాఠశాల అధ్యాపకురాలు బి.కల్పన, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

## రేవూరులో మండల స్థాయి క్రీడలు ప్రారంభం



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** అనంతసాగరం మండలం రేవూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో మండల స్థాయి పాఠశాల క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి. పిడి గౌరీ రెడ్డి, హెచ్ఎం వెంకటేశ్వర్ రెడ్డిలు క్రీడలను ప్రారంభించారు. మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు క్రీడల్లో పాల్గొననున్నారు. తొలి రోజు వాలీబాల్, కోకో, కబడ్డీ, లాంగ్ జంప్, షాట్ పుట్ క్రీడలు జరిగాయి. కార్యక్రమంలో పిఈటిలు ఎం.శ్రీనివాసులు, రమేష్ మీరావాలి నాగ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# పాపిరెడ్డి పాలెంలో ఇది మంచి ప్రభుత్వం

**తోటపల్లి గూడూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని పేడూరు గ్రామంలో 100 రోజుల పాలన, మంచి ప్రభుత్వం, ప్రజా వేదిక కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఆయనను పాపిరెడ్డిపాలెం నేతలు, మేనాటి సీనయ్య, దద్దోలు మనోహర్, పరుచూరి హరిబాబు ఇతర నేతలతో కలిసి ఘనంగా స్వాగతం పలికారు, కూటమిపాలన ద్వారా వంద రోజులలో జరిగిన అభివృద్ధిని వివరించారు. వరద బాధితులను ఆదుకోవడంతోపాటు నష్టపోయిన వారికి పరిహారం చెల్లించారని తెలిపారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంచాయితీలకు 1452 కోట్లు విడుదల చేసిన సంగతుల గురించి కూలం కుషంగా వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి బొమ్మి సురేంద్ర, మండల పార్టీ అధ్యక్షులు సన్నారెడ్డి సురేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ముత్యాల శ్రీనివాసులు, స్థానిక సర్పంచ్ కదురు వెంకటసుబ్బయ్య, మేనాటి



పరంధామయ్య,విజయ్ కుమార్, సిద్ధవరపు సుస్మితారెడ్డి ముంగలదొరువు నేతలు పోతన, ఇతర తెలుగుదేశం నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కృష్ణపట్నం సముద్ర తీర ప్రాంతంలో రాగల సామాజిక సేవ



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** కృష్ణపట్నం సముద్ర తీర ప్రాంతం వద్ద అధికార పార్టీ నాయకులు రాగాల శివకృష్ణ ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు జరిగినాయి. ఇటీవల వినాయక చవితి మహోత్సవాలు నిర్వహించగా తీర ప్రాంతం కలుషితంగా మారింది. చెత్తాచెదారం విపరీతంగా చేరింది. సముద్రం వెంబడి అపరిశుభ్ర వాతావరణం నెలకొనడంతో పరిశుభ్రంగా చేసేందుకు ఆయన శ్రీకారం చుట్టారు. మారింది. ఈ సందర్భంగా ఇక్కడ పారిశుధ్యం పనులు జరిగినాయి. ఈ కార్యక్రమానికి సొంత నిధులు ఖర్చు పెట్టారు. చెత్త,చెదారాలు ఎక్కువగా ఉండిపోవడంతో వాటిని తొలగించారు. ట్రాక్టర్‌ను అక్కడ పెట్టుకొని చెత్తను దానిలో వేసి దూరంగా పడేసి కాల్చివేశారు. పర్యావరణాన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యత- కృష్ణపట్నం సముద్ర తీర ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచుదాం, మన ఆరోగ్యాన్ని మనమే కాపాడుకుంటాం అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని చేశారు. రాగాల అనుచరులైన లేబూరు రవిచంద్ర, కరణం రాజేష్, పురిణిమహేష్, మక్కి మహేష్, కారంచేటి శశికుమార్ మరి కొంత మంది యువకులు ఆయనకు సహకారం అందించారు. ఆరు ట్రక్కులు చెత్తను సముద్రం ఒడ్డు నుంచి దూరంగా తీసుకెళ్లారు. తీర ప్రాంతం పరిశుభ్రంగా మారింది. అనంతరం అధికార పార్టీ నాయకులు రాగాల మాట్లాడారు. సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేశామని ఆయన తెలిపారు.

# పార్టీలకు అంతీతంగా ఉదయగిరి అభివృద్ధిచేద్దాం : ఎమ్మెల్యే

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి అభివృద్ధికి పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేర్కొన్నారు. అసంపూర్తిగా ఆగిపోయి ఉన్న ట్యాంక్ బండ్‌ను శుక్రవారం ఇరిగేషన్ అధికారులు, పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. ట్యాంక్ బండ్ సుందరీకరణలో భాగంగా ఇప్పటి వరకు జరిగిన పనులు, చేయాల్సిన పనులపై జలవనరుల శాఖాధికారులతో మాట్లాడి సూచనలిచ్చారు. అలాగే పురాతన కృష్ణమందిరం సమీపంలో కోనేరు, కల్యాణ మండపాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉదయగిరి ట్యాంక్ బండ్ సుందరీకరణ పనులపై ఇరిగేషన్ అధికారులతో చర్చించామన్నారు త్వరలోనే పనులు ప్రారంభించి పనులు పూర్తి చేస్తామన్నారు. ట్యాంక్ బండ్ లోకి పట్టణంలోని మురుగు నీరు రాకుండా ప్రత్యేక చర్యలతోపాటు వాకింగ్ ట్రాక్, కట్టలను అనుసంధానించేలా వంతెన, ట్యాంక్ బండ్లోకి వర్షపు నీరు వచ్చేందుకు ఏర్పాట్లతోపాటు ఇతర పనులు ప్రధానంగా చేపడతామన్నారు. అలాగే ట్యాంక్ బండ్‌కు సమీపంలో ఉండే శ్రీకృష్ణదేవరాయులు కాలం నాటి పురాతన కట్టడాలను టూరిజం అధికారులతో మాట్లాడి అభివృద్ధి చేస్తామన్నారు. ఉదయగిరికి ఎంతో ప్రాచీన చరిత్ర ఉందన్నారు. ఉదయగిరి



దుర్గాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పి. చెంచలబాబుయాదవ్, మండల కన్వీనరు బయ్యన్న, రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు రియాజ్, ఇరిగేషన్ ఈఈ వెంకటేశ్వర్లు, డీఈఈ చంద్రమౌళి, ఏఈలు వేణు, సురేష్, నాయకులు బి.నరసింహులు, రాజా, గ్యాస్ శ్రీను, నరసింహా, ఓబుల్ రెడ్డి, సంధాని, సజిల్, రామయ్య, లక్ష్మయ్య, పెద్ద వెంకటయ్య, కిరణ్, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జవహర్ భారతి కళాశాలలో డాక్టర్ డిఆర్ బాలల క్రీడోత్సవాలు

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి జవహర్ భారతి కళాశాలలో డాక్టర్ దొడ్ల రామచంద్రారెడ్డి బాలల క్రీడోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి హాజరయ్యారు. కళాశాల యాజమాన్యం సిబ్బంది విద్యార్థులు శాసనసభ్యునికి కావ్యకి ఘనంగా స్వాగతం పలికారు. మొదటిగా క్రీడాజ్యోతి,మార్చ్ ఫాస్ట్ లో పాల్గొన్నారు. అంతరం క్రీడల్లో పాల్గొనే ప్రతి స్కూల్ విద్యార్థుల ను పరిచయం చేసుకున్నారు. విద్యార్థులు ఉత్సాహంగా శాసనసభ్యులతో సెల్ఫీ



దిగారు. అనంతరం శాసనసభ్యులు మాట్లాడుతూ, క్రీడలు విద్యార్థుల్లో మానసిక స్థైర్యాన్ని నింపుతాయని అలాగే జాతీయస్థాయిలో క్రీడల్లో రాణిస్తున్న వారు నిరుపేద విద్యార్థులేనని తెలిపారు జోహార్ భారతి కళాశాల నుంచి నేను ఎన్నో నేర్చుకున్నారని ఏ మూలకు వెళ్లిన జవహార్భారతి కళాశాల యొక్క మూలాలు ఉన్నాయని తెలిపారు. జవహర్ భారతికళాశాల అభివృద్ధిలో నా వంతు కృషి ఉంటుందని, అనంతరం క్రీడల్లో గెలుపు పొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసి చేశారు.



సూర్య www.suryaa.com
రిపోర్టర్స్ కావలెను
తెలుగు పత్రికా రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దిన పత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకుల కావలెను.
కావలసిన సెంటర్లు
నెల్లూరు జిల్లాలోని అల్లూరు, దగదర్తి, దుత్తలూరు, కొండాపురం, బుచ్చి, మనుబోలు, కొడవలూరు, కోవూరు, ఇందుకూరుపేటలలో విలేకర్లు కావలెను.
మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం, మిలిటరీ కాలనీ, రోడ్ నెం.1,
LIC & CID ఆఫీసు ఎదురుగా, కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు.
సెల్: 9000 118811

# వందరోజుల పాలనపై ప్రజలకు అవగాహన



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మంచి ప్రభుత్వం అనే కార్యక్రమం ప్రవేశపెట్టారు తెలుగుదేశం పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గం శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, తెలుగు దేశం పార్టీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం 36వ డివిజన్ పరిధిలో డివిజన్ ఇన్చార్జి అబ్దుల్ రసూల్ ఆధ్వర్యంలో 36/2 సచివాలయం సిబ్బంది తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి 116, 119 బూత్ పరిధిలో మంచి ప్రభుత్వం కార్యక్రమం ఇంటింటికి తిరిగి ప్రతి ఇంటికి స్టిక్కర్ అతికించడం కరపత్రాలు ఇవ్వటం గత ప్రభుత్వంలో జరిగినటువంటి నష్టాల గురించి ప్రజలకు వివరించి చెప్పటం మన కూటమి ప్రభుత్వం చేపట్టినటువంటి కార్యక్రమాలను ప్రజలకు వివరించి చెప్పటం జరిగింది. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, సజీద్, జిలానీ, మనోహర్, ముజామిల్ పాల్గొన్నారు.

# నకిలీ సంతకాల ఆరోపణల పై విచారణ

- విచారణకు హాజరైన సర్పంచ్ లక్ష్మి, ఉప సర్పంచ్ అనితారెడ్డి



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ముత్తుకూరు గ్రామ పంచాయతీలో నకిలీ సంతకాలు చేసి పంచాయతీ నిధులు స్వాహా చేశారని వచ్చిన ఆరోపణలపై శుక్రవారం డివిజనల్ పంచాయతీ అధికారి శ్రీనివాసరావు విచారణ చేశారు. ఈ విచారణకు సర్పంచ్ లక్ష్మి, ఉప సర్పంచ్ అనితారెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మణ్ రెడ్డి హాజరయ్యారు. ఇరు వర్గాలను డివిజనల్ పంచాయతీ అధికారి విచారించారు. అయితే విచారణ మాత్రం సామరస్యంగా శాంతియుతంగా జరిగింది. నకిలీ సంతకాలపై వాస్తవాలు తేల్చాలని ఉప సర్పంచ్ విచారణ అధికారులను డిమాండ్ చేశారు. ఎలాంటి విచారణకైనా తాము సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. విచారణకు సిద్ధంగా ఉన్నామని సర్పంచ్ లక్ష్మి తెలిపారు. ఇరువర్గాలు వాదనలువిన్న డివిఎల్‌పిఓ సర్పంచ్‌తోపాటు ఉపసర్పంచి నుంచి లిఖితపూర్వకంగా సమాధానం తీసుకున్నారు. మీరు చెప్పిన సమాధానాన్ని నివేదిక రూపంలో రాష్ట్ర ప్రభుత్వానికి అందజేస్తామని డివిఎల్‌పిఓ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.